ప్రతిపక్షం

www.prathipaksham.in

బుధవారం 04.03.2026 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 343 పేజీలు:8 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu



చిన్నస్వామి స్టేడియంలోనే ఐపీఎల్ 8





హొర్ముజ్ జలసంధి బంద్

నౌకలు వస్తే నిప్పు పెడతాం.. హెచ్చరికలు జారీ చేసిన ఇరాన్

- ప్రపంచ దేశాల ఆందోళన, భారత్‌పైనా ప్రభావం
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ రక్షణ మంత్రి మృతి?
- ఇరాన్‌లో 787 మంది మృత్యువాత
- సౌదీ అమెరికా ఎంబసీ, స్థావరాలపై ఇరాన్ దాడులు
- ఇరాన్‌పై మరిన్ని భీకరమైన దాడులు: అమెరికా

ప్రతిపక్షం నేషనల్ డెస్క్

పశ్చిమాసియాలో ఇంకా యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లో పరిస్థితులు మరింత దిగజారాయి. ఇరు పక్షాల దాడులు, ప్రతిదాడులతో పరిస్థితి తీవ్రరూపం దాల్చుతోంది. దీంతో ఇరాన్ ప్రపంచ చమురు రవాణాకు జీవనాడిగా పిలిచే హొర్ముజ్ జల సంధిని మూసివేస్తున్నట్టు ప్రకటించింది. అంతే కాకుండా ఈ జలసంధి ద్వారా వచ్చే నౌకలకు నిప్పు పెట్టి కాల్చేస్తామని హెచ్చరించింది. ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించిన ఇరాన్ మంగళవారం సౌదీలోని

...:: మిగతా 2లో

పేదల ఇళ్లయితే కూల్చేస్తారా?

మూసీ నది మధ్యలోనే భవనాల నిర్మాణం

ఆ నిర్మాణాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



- పేదల ఇళ్లు కూల్చి పెద్దల ప్రాజెక్టులకు కాపలా కాస్తారా?
- నార్సింగిలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆందోళన
- కవితను అరెస్టు చేసిన పోలీసులు
- నార్సింగి ఠాణా ఎదుట 'జాగృతి' శ్రేణుల నిరసన

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, మార్చి 3: "పేదల ఇళ్లు అయితే ఒక నిమిషం ఆలస్యం లేకుండా కూల్చేస్తారు. కానీ మూసీ నది మధ్యలో మల్టీస్టోరీ భవనాలు ఎలా నిర్మాణం అవుతున్నాయి? ఇది పాలనా వైఫల్యమా? లేక ప్రభావశీలులకు ప్రత్యేక రక్షణా?" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కవిత ఆధ్వర్యంలో

...:: మిగతా 2లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ – 6.29 (బుధవారం సాయంత్రం)

సహార్ – 5.10 (గురువారం ఉదయం)



పశ్చిమాసియా దేశాలతో మాట్లాడిన మోడీ

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. గత 48 గంటల్లో ప్రధానమంత్రి 8 పశ్చిమాసియా దేశాల అధినేతలతో మాట్లాడారు.

7

డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్

రాష్ట్రంలో పెద్ద రాష్ట్రాలతో సమానంగా విద్యుత్ సరఫరా

- రికార్డు స్థాయిలో 18,139 మెగావాట్ల డిమాండ్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విద్యుత్ సిబ్బందికి అభినందనలు తెలిపిన మంత్రి



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, మార్చి 3: తెలంగాణలో రోజురోజుకూ విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని, డిమాండ్‌కు తగ్గట్లు కరెంట్ సరఫరా చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చూస్తున్న సిబ్బందికి భట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ వినియోగం మంగళవారం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు విద్యుత్ శాఖ అధికారులు లెక్కలు

...:: మిగతా 2లో



అధికారులే ప్రభుత్వానికి కళ్లు, చెవులు

- వచ్చే మూడు నెలలు కలెక్టర్ల పనితీరుకు కొలమానం
- జూన్‌లో కలెక్టర్ల పనితీరుపై మరోసారి సమావేశం
- మార్చి 6 నుంచి 'ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక'
- ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లాలి
- వార్డు సభ్యుడి నుంచి ఎమ్మెల్యే దాకా పాల్గొనాలి
- జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశనం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, మార్చి 3: ఈ మూడు నెలలు ప్రతి కలెక్టర్ పనితీరుకు కొలమానమని, వారి సర్వీస్ కెరీర్‌కు పునాదిగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య జిల్లా కలెక్టర్లు వారధిగా పని చేయాలని సూచించారు. "ప్రభుత్వానికి కళ్లు, చెవులు అధికారులే. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించకపోతే ప్రజా సమస్యలు అర్థం కావు. నెలలో కనీసం 10 రోజులైనా క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని ఆదేశించారు. కలెక్టర్ల పనితీరును ఎప్పటికప్పుడు మదింపు చేసి నివేదిక అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. కొందరు కలెక్టర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "ఆషామాషీగా ఐఏఎస్ కాలేరు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ ఉద్యోగానికి సార్థకత చేకూరుతుంది. క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తేనే కలెక్టర్లుగా రాణించగలరు" అన్నారు. "కలెక్టర్ల పనితీరును ప్రభుత్వం నిశితంగా గమనిస్తుంది. మీరు మంచి పనిచేస్తే మిమ్మల్ని అభినందిస్తుంది. పనితీరుకు సంబంధించి వార్షిక నివేదికల ఆధారంగా బేరీజు వేస్తాం. వచ్చే జూన్‌లో కలెక్టర్ల పనితీరుపై మరోసారి సమావేశం నిర్వహిస్తాం" అని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు జరిగే 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సమన్వయంతో 99 రోజుల ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు మార్చి 12న జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

...:: మిగతా 2లో



టెహ్రాన్ నుంచి భారతీయ విద్యార్థుల తరలింపు

ఇరాన్-అమెరికా యుద్ధంతో తీవ్ర భయాందోళనలు నెలకొన్న ఇరాన్ రాజధాని టెహ్రాన్ నుంచి చాలామంది భారత విద్యార్థులను ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు ఆ దేశంలోని మన దౌత్య కార్యాలయం మంగళవారం తెలిపింది.

7



రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై

శ్వేతపత్రం విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. మార్చి16 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రజలకు ఆర్థిక వాస్తవాలు వెల్లడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

...:: 3లో

రాజేంద్రనగర్‌లో అక్రమ క్వారీలు

- కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ గనుల తవ్వకాలు
- 17 ఎకరాల భూ కేటాయింపుపై సమాధానం చెప్పాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, మార్చి 3: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ గనుల తవ్వకాలు, భూ దందాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఉప నాయకుడు, మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. రాజేంద్రనగర్ మండలంలోని మానసహిల్స్ ప్రాంతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ నిర్మాణ సంస్థ ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా కొండలను పిండి చేస్తూ అక్రమ గనుల తవ్వకాలు జరుపుతోందని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్లుడి అనుచరులకు 17 ఎకరాల ప్రభుత్వ భూమిని పోటీ పద్ధతి లేకుండా కట్టబెట్టారని విమర్శించారు. ఓఆర్ఆర్‌కు ఆనుకుని ఉన్న రాజేంద్రనగర్ మండలంలోని మానసహిల్స్ ప్రాంతంలో నెలల తరబడి కొండలను పిండి చేస్తూ భారీ స్థాయిలో రాళ్లు తరలిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తోందని హరీష్ రావు ప్రశ్నించారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ సహజ సంపదను దోచుకుంటూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న ఈ దందాపై రెవెన్యూ, గనుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, పట్టణాభివృద్ధి సంస్థ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రాత్రింబవళ్లు భారీ యంత్రాలతో బండరాళ్లను తొలుస్తూ అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు కళ్లుమూసుకున్నట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సాధారణ ప్రజలు చిన్న తప్పు చేసినా

...:: మిగతా 2లో

హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు

- అప్రమత్తమైన అధికారులు
- కోర్టు ప్రాంగణంలో హైఅలర్ట్
- వారం రోజుల వ్యవధిలోనే రెండోసారి బెదిరింపులు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో



హైదరాబాద్, మార్చి 3: తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈమెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈమెయిల్ పంపినట్లు సమాచారం. ఈ మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.



భారత్‌లో కనువిందుగా 'బ్లడ్ మూన్'

భారత్‌లో మంగళవారం అరుదైన ఖగోళ వింత ఆవిష్కృతమైంది. ఈ సంవత్సరం అత్యంత కీలక ఘటనగా భావిస్తున్న సంపూర్ణ చంద్ర గ్రహణం దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్పష్టంగా కనిపించింది. ప్రజలు ఈ ఖగోళ అద్భుతాన్ని ఆసక్తిగా వీక్షించారు.

7



అధికారులే ప్రభుత్వానికి కళ్లు, చెవులు

మొదటిపేజీ తరువాయి

నిర్వహించాలని నిర్ణయించారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణ అందరినీ ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని ఆదేశించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభల్లో నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల వివరాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పథకం లబ్ధిదారుల ముఖ గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని, అర్హులకు తప్పనిసరిగా లబ్ధి చేరేలా చూడాలని ఆదేశించారు. అనర్హులు లబ్ధి పొందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జూన్ 12న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

రాష్ట్రంలో 26వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పర్యవేక్షణకు ఒక అధికారికి బాధ్యత ఇవ్వాలని సూచించారు. కలెక్టర్లు వారానికి ఒకసారైనా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేయాలని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం తొలి రోజైన జూన్ 12న రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులను తరచుగా సందర్శించి సమస్యలు రాకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. మిల్లర్ల వద్ద నుంచి ధాన్యాన్ని తిరిగి రాబట్టాలని, ఇసుక మాఫియా మరియు అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ నియామకాలలో అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలని, పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించాలని సూచించారు. భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించి, ప్రధాన ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ విజన్ అమలులో జిల్లా కలెక్టర్లు పూర్తి భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి గారు తెలిపారు.

డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్

మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. దీనిపై స్పందించిన.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భవిష్యత్‌లో రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా జరుగుతున్నట్లు వివరించారు. ఈ క్రమంలోనే రోజురోజుకూ భారీగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నప్పటికీ.. ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నందుకు విద్యుత్ శాఖ సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. తెలంగాణలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకోవడం అంటే.. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, కార్యనిర్వహణకు నిదర్శనం అని భట్టి విక్రమార్క తెలిపారు. భౌగోళికంగా తెలంగాణ చిన్న రాష్ట్రమే అయినప్పటికీ, పెద్ద రాష్ట్రాలతో సమానంగా విద్యుత్ సరఫరా చేస్తుండటం గర్వకారణమని పేర్కొన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, పట్టణాభివృద్ధిలో తెలంగాణ దూసుకెళ్తుందని.. ఈ విద్యుత్ వినియోగమే చెబుతోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ, ఔషధ తయారీ, నీటి ప్రాజెక్టుల విస్తరణతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ 19,900 మెగావాట్లు.. రాజస్థాన్ 20,600 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా, చిన్న రాష్ట్రమైన తెలంగాణ 18,139 మెగావాట్ల డిమాండ్‌తో ఆ దరిదాపుల్లో నిలిచిందని.. ఇదే జాతీయ స్థాయిలో రాష్ట్రం సాధించిన ఘనత అని పేర్కొన్నారు. పరిశ్రమలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌ల కంటే తెలంగాణ ఎక్కువ విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేయడం విశేషమని చెప్పారు.

రాజేంద్రనగర్‌లో అక్రమ క్వారీలు

మొదటిపేజీ తరువాయి

వెంటనే చర్యలు తీసుకునే ప్రభుత్వం, మంత్రికి సంబంధించిన సంస్థపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ గనికి కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, పర్యావరణ అనుమతి, గనుల లీజు, గ్రామపంచాయతీ లేదా పురపాలక సంస్థ అనుమతి, భూమి వినియోగ మార్పు అనుమతి, విస్ఫోటక పదార్థాల వినియోగ అనుమతి, భూగర్భ జలాల వినియోగ అనుమతి, రెవెన్యూ శాఖ అనుమతులు ఏవీ లేవని హరీష్ రావు ఆరోపించారు. ఇన్ని అనుమతులు లేకుండా కొండలను మాయం చేస్తూ రాళ్లు, కాంక్రీటు తరలించడం స్పష్టమైన చట్టవ్యతిరేక చర్య కాదా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే హైడ్రా యంత్రాంగానికి ఈ అక్రమ గని కనిపించడం లేదా అని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వారు మంత్రుల అక్రమాలను ఎందుకు కప్పిపుచ్చుతున్నారని నిలదీశారు. సాధారణ ప్రజలకు ఒక న్యాయం, మంత్రులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అల్లుడి అనుచరులకు 17 ఎకరాల ప్రభుత్వ భూమిని పోటీ పద్ధతి లేకుండా నామినేషన్ విధానంలో కట్టబెట్టారని ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం జరుగుతోందన్నారు. వెంటనే ఆ భూ కేటాయింపును రద్దు చేసి పారదర్శకంగా పోటీ పద్ధతిలో కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని చెప్పిన ముఖ్యమంత్రి, ఇప్పుడు వేల కోట్ల విలువైన భూముల్లో ఉన్న కొండలను స్వయంగా తమవారు మాయం చేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడుస్తుందా, లేక భూ దందాలు నడుస్తున్నాయా అని తీవ్రంగా విమర్శించారు. అక్రమ గనుల తవ్వకాలను తక్షణమే నిలిపివేసి, ఇప్పటివరకు తరలించిన సహజ సంపద మొత్తాన్ని జరిమానాతో సహా వసూలు చేయాలని, సంబంధిత సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని హరీష్ రావు డిమాండ్ చేశారు. మంత్రి సంస్థ నిర్వహిస్తున్న అక్రమ గనుల తవ్వకాల ఫోటోలు, వివరాలను ప్రజల ముందుంచుతున్నామని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే తానే స్వయంగా అక్కడికి వచ్చి నిజానిజాలు బయటపెడతానని హెచ్చరించారు.

డిజైన్ ఖరారు కాకుండానే ప్రాజెక్టు నిర్మాణం

- కాళేశ్వరం పై హైకోర్టులో విచారణ

ప్రతిపక్షం, హైదరాబాద్, మార్చి 3: ఎలాంటి డిజైన్ ఖరారు కాకుండానే రూ.వేల కోట్ల విలువైన కాళేశ్వరం ప్రాజెక్టు పనులను కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. హై పవర్ కమిటీ, నిపుణుల కమిటీ, కేబినెట్ కమిటీలు ఇచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకోవడం గానీ, వాటి సూచనలను పాటించడం గానీ చేయలేదని, ఇంత పెద్ద ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ రిజర్వాయర్ పియర్ కుంగిపోయిన నేపథ్యంలో దానిపై విచారణ చేపట్టవద్దంటే ఎలా అని ప్రశ్నించింది. తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం ప్రభుత్వానికి ఉందని, అయితే ఇలాంటి నివేదిక ఆధారంగా మాత్రం కాదంది. బాధ్యులెవరో గుర్తించడానికే కమిషన్ ఏర్పాటు జరిగిందని ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ హైకోర్టులో వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్ రావు, ఎస్కే జోషి, స్మితా సబర్వాల్ పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో జరిగిన అవకవకలపై విచారణ నిమిత్తం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్‌కే జోషీ దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మరోసారి విచారణ కొనసాగించింది. హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ వాదనలు వినిపించారు.





హామీల కోసం పోరాడుతున్న అంగన్‌వాడీలు, హెల్పర్ల పట్ల ప్రభుత్వ వైఖరి అత్యంత హేయమైనది. మహిళలపై లాఠీఛార్జీ చేసి నిర్బంధించడమే కాక ఆహారం, తాగునీళ్లు అందకుండా చేశారు. విజయవాడ ధర్నాలో పలువురు అంగన్‌వాడీల అరెస్ట్ హేయమైన చర్య. ఏరుదాటాక తెప్పతగలేసే మీ ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు.
- వైసీపీ అధినేత వైఎస్ జగన్





హొర్ముజ్ జలసంధి బంద్

మొదటిపేజీ తరువాయి

అమెరికా ఎంబసీపై, బహ్రెయిన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పై, కువైట్‌లోని అమెరికా స్థావరంపై డ్రోన్ దాడులతో విరుచుకుపడింది. ఇటు ఇజ్రాయెల్ ఇరాన్ అధ్యక్ష భవనంతోపాటు సెక్యూరిటీ కౌన్సిల్ భవనాలపై దాడులు చేస్తోంది. ఇక రానున్న 24 గంటల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్టు అమెరికా హెచ్చరించింది. చర్చలకు సిద్ధమని ఇప్పుడు ఇరాన్ ముందుకు వచ్చిందని చెప్పిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇప్పటికే ఆలస్యమైందని బదులిచ్చినట్టుగా చెప్పారు. కాగా యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా ఇరాన్‌లో 787 మంది మరణించినట్టు సమాచారం. 24 గంటల కిందట ఇరాన్ రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మజీద్ ఇబెన్ అల్ రెజా కూడా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

నిలిచిపోయిన 706 నౌకలు

హొర్ముజ్ జలసంధి గుండా నౌకలు వస్తే నిప్పు పెట్టి కాల్చివేస్తామని ఇరాన్‌హెచ్చరికల నేపథ్యంలో హొర్ముజ్ మార్గంలో ఇతర దేశాలకు చెందిన 706 నౌకలు నిలిచిపోయినట్టు మారిటైమ్ అనలిటిక్ సంస్థలు విండ్‌వర్డ్, కెప్లెర్ అంచనా వేశాయి. ఇందులో 334 చమురు రవాణా నౌకలే ఉన్నట్టు పేర్కొన్నాయి. ప్రపంచ దేశాలు వాడే చమురులో ఐదోవంతు రవాణా హొర్ముజ్ నుంచే జరుగుతున్నది. ఇప్పుడు ఇరాన్ ప్రకటనతో 85 శాతానికి పైగా చమురు సరఫరాపై ప్రభావం పడినట్టు తెలుస్తున్నది. పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీని అత్యధికంగా వినియోగించే భారత్‌తో పాటు చైనా, దక్షిణ కొరియా, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటొచ్చని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా భారత్‌కు సరఫరా అయ్యే 50 శాతం చమురు హొర్ముజ్ జలసంధి గుండానే వస్తుండటం గమనార్హం. దీంతో మన దేశంలో పెట్రోల్, గ్యాస్ ధరలు పెరగవచ్చునని ప్రచారం జరుగుతున్నది.

డ్రోన్లతో విరుచుకుపడుతున్న ఇరాన్

సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. మరోవైపు, బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలో ఉన్న అమెరికా ఎయిర్‌బేస్‌ను కూడా డ్రోన్లు, క్షిపణులతో ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. యూఏఈలోని ఫుజైరా ఆయిల్ ఫీల్డ్‌పై ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. కాగా.. ఇరాన్ దాడుల్లో యూఏఈలోని పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ భీకర దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. ఇజ్రాయెల్‌లో ఉన్న తమ పౌరులను ఉద్దేశించి జెరూసలేంలోని అమెరికా రాయబార కార్యాలయం కీలక విజ్ఞప్తి చేసింది. తదుపరి నోటీసులు వచ్చేవరకూ పౌరులందరూ ఎక్కడివారు అక్కడే ఉండాలని, అమెరికన్లను తరలించే లేదా సాయం చేసే పరిస్థితిలో ఎంబసీ లేదని పేర్కొంది. యూఏఈలోని తమ రెండు డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు జరిగాయని అమెజాన్ ధ్రువీకరించింది. బహ్రెయిన్‌లోని ఓ డేటా సెంటర్ సమీపంలో దాడి జరిగిందని, దీంతో పాక్షికంగా నష్టం జరిగినట్టు వెల్లడించింది.

రక్షణ మంత్రి మజీద్ ఇబెన్ అల్-రెజా మృతి

ఇరాన్ అధ్యక్ష కార్యాలయంతో పాటు సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై కూడా బాంబులు విడిచామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఇరాన్ రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మజీద్ ఇబెన్ అల్ రెజా కూడా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినట్టు అక్కడి మీడియా వెల్లడించింది. ఇరాన్‌లోని నతాంజ అణు కేంద్రంపై అమెరికాఇజ్రాయెల్ సేనల దాడి నిజమేనని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) వెల్లడించింది. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో భారతీయ విద్యార్థుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అక్కడి స్థానిక రాయబార కార్యాలయం పలువురు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఒకవైపు యుద్ధం కొనసాగుతుండగానే ఇరాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కూల్‌పై భూకంప తీవ్రత 4.3గా నమోదైంది. దక్షిణ ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో ఈ ప్రకంపనలు వచ్చాయి. వివరాలు తెలియాల్సి ఉంది.

లెబనాన్‌లోకి ఇజ్రాయెల్ బలగాలు

హెజ్బొల్లా తీవ్రవాద గ్రూపు లక్ష్యంగా దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయెల్ మంగళవారం తన బలగాలను పంపింది. 80 కిపైగా గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని ఆదేశించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర ఇజ్రాయెల్‌పైకి రాకెట్లు, డ్రోన్లను హెజ్బొల్లా ప్రయోగించగా ప్రతీకారంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరపడంతో లెబనాన్ రాజధాని బీరుట్ శివార్లలో 40 మంది మరణించారు. మృతుల్లో ఓ పాలస్తీనా తీవ్రవాది, హెజ్బొల్లా నిఘా అధికారి కూడా ఉన్నారు. ఈ దాడుల్లో 246 మంది గాయపడ్డారని, వేలాదిమంది నిరాశ్రయులయ్యారని లెబనాన్ ఆరోగ్య శాఖ మంగళవారం ప్రకటించింది.

వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు.. ముగ్గురు భారత నావికులు మృతి

ఒమన్ తీరం లోని వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు చేసింది. ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వయిజరీ జారీచేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హొర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొన్నది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారమైతే భారత జెండా ఉన్న నౌకలను నిలిపివేసినట్లు ఎలాంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు.



పేదల ఇళ్లయితే కూల్చేస్తారా?

మొదటిపేజీ తరువాయి

జాగృతి నేతలు, స్థానిక ప్రజలు నార్సింగిలో మంగళవారం భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హైడ్రా అధికారులను నిలదీశారు. మూసీ నది మధ్యలోనే బహుళ అంతస్తుల భారీ రియల్ ఎస్టేట్ నిర్మాణాలు కొనసాగుతున్నాయని కవిత ఆరోపించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో పేదల ఇళ్లు కూల్చివేసిన ఘటనను, ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో దాదాపు 600 కుటుంబాలు ఇళ్లు కోల్పోయిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. మూసీ నది తీర ప్రాంతాల్లో నివసిస్తున్న అనేక పేద కుటుంబాలు కూల్చివేతలకు గురయ్యాయని గుర్తుచేశారు. "పేదలపై చట్టం పిడుగులా పడుతుంది. పెద్దలపై మాత్రం మౌనం ఎందుకు?" అంటూ మండిపడ్డారు. మూసీ నది మధ్యలో భారీ నిర్మాణాలు జరుగుతుండగా అధికారులకు తెలియకపోవడం అసాధ్యమని కవిత అన్నారు. హైడ్రా రంగానాథ్, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అక్రమ నిర్మాణాలను కావాలనే పట్టించుకోకపోతున్నారని ఆరోపించారు. "మేము సంప్రదిస్తే మీటింగుల్లో బిజీగా ఉన్నామని చెబుతున్నారు. తెలంగాణ నదులను కాపాడటం కంటే మీటింగులు ముఖ్యమా?" అని ఆమె నిలదీశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరుతో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్స్ వంటి దశాబ్దాల క్రితం నిర్మాణమైన అపార్ట్‌మెంట్ల నివాసితులను వేధిస్తున్నారని కూడా కవిత ఆరోపించారు. దాదాపు 20 ఏళ్ల క్రితం జీవిత పొదుపులతో ఇళ్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి కుటుంబాలు ఇప్పుడు అనిశ్చితి, ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని చెప్పారు.

నిన్న చట్టబద్ధమైన నిర్మాణాలు ఈరోజు అక్రమమా?

బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అనేక నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని గుర్తుచేసిన ఆమె, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పనులను ఆరు నెలలు నిలిపివేసి, తరువాత మళ్లీ అనుమతించిందని విమర్శించారు. "నిన్న చట్టబద్ధమైన నిర్మాణాలు ఈరోజు అక్రమమా? లేక చట్టబద్ధత కూడా రాజకీయ సౌకర్యానుసారం మారుతుందా?" అని ఆమె ధ్వజమెత్తారు. "మా పోరాటం



వ్యక్తులపై కాదు. ఎంచుకుని చర్యలు తీసుకునే ప్రభుత్వంపై. నీటి వనరుల పరిరక్షణ పేరుతో కూల్చివేతలు చేస్తే, అవి ధనిక-పేద అనే తేడా లేకుండా సమానంగా ఉండాలి. న్యాయం ఒకటే ఉండాలి," అని కవిత స్పష్టం చేశారు. మూసీ నది రక్షణ, తెలంగాణ సహజ వనరుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేశ్ ప్రజాపతి, బండారి శ్రీనివాస్, లలిత యాదవ్, క్రిష్ణవేణి, లక్ష్మీ శ్రావణి, రేణుక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు అన్యాయం

పోలీసులు బలప్రయోగంతో తనను అదుపులోకి తీసుకోవడం అన్యాయమని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ నది మధ్యలో పెద్దలు నిర్మిస్తున్న భవనాలను వదిలిపెట్టి పేదలు కట్టుకున్న ఇళ్లను మాత్రమే కూల్చివేస్తున్నారని ఆమె ఆరోపించారు. మూసి రివర్ ఒడ్డున నిర్మాణాలకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, అదే విధానాన్ని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని అన్నారు. ప్రభుత్వాలు ఎప్పుడూ పెద్దల పక్షాననే ఉంటున్నాయనే విషయానికి ఇదే నిదర్శనమని ఆమె వ్యాఖ్యానించారు. హైదరాబాద్ శివార్లలో పేదల ఇళ్లను కూల్చివేసినందుకు ఈ ప్రభుత్వం తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మూసీ ఒడ్డుకు ముప్పై మీటర్ల దూరంలోనే ఇతర నిర్మాణాలు ఉండాలనే నిబంధనలు విధిస్తున్న ప్రభుత్వం, కొందరు పెద్దలకు ఐదు మీటర్ల దూరంలోనే అనుమతులు ఇస్తోందని ఆమె ఆరోపించారు. ఈ అక్రమాలపై న్యాయపోరాటం కొనసాగిస్తామని కవిత తెలిపారు.



కల్వకుంట్ల కవిత అరెస్ట్

నార్సింగిలో మూసీ నదిని ఆక్రమించి అక్రమంగా నిర్మిస్తున్న భవనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానికులతో కలిసి మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమెతో పాటు పలువురు జాగృతి నాయకులను అదుపులోకి తీసుకుని నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ తెలంగాణ జాగృతి శ్రేణులు నార్సింగి పోలీస్ స్టేషన్ ఎదుట భారీగా చేరుకున్నారు. ఠాణా ముందు బైఠాయించి నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. నార్సింగిలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

సివిల్ కాంట్రాక్టుల పేరుతో రూ.10కోట్లు స్వాహా!

- బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంలో కుంభకోణం
- ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన సివిల్ కాంట్రాక్టర్లు



ప్రతిపక్షం సిటీ బ్యూరో, హైదరాబాద్, మార్చి 3: జీహెచ్ఎంసీలో విలీనమైన శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలు బయటపడుతున్నాయి. శానిటేషన్ సహా పలు కీలక విభాగాల్లో అభివృద్ధి పేరుతో పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టినట్లు జీహెచ్ఎంసీ సహా పురపాలక శాఖకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఒక్క బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే డ్రై ఫూట్స్, టీ, బిస్కట్లు, మొక్కలకు రంగు వేయడం, బ్లీచింగ్ పౌడర్ సహా 232 పనుల్లో సుమారు రూ.10 కోట్ల దుర్వినియోగం చేశారని ఆధారాలతో సహా పలువురు సివిల్ కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ తక్షణమే అవినీతిని నిగ్గుతేల్చేందుకు విజిలెన్స్ విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన అధికారులు, శానిటేషన్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రూ.10 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది : అప్పుల్లో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కొత్త తిప్పలు వచ్చిపడ్డాయి. ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనమైన శివారు మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు సంబంధించి కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆదాయం, ఆస్తులు, అప్పులను స్వీకరించిన జీహెచ్ఎంసీ ఆయా మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో శానిటేషన్, సివిల్ వర్క్‌లకు సంబంధించి కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు చెల్లించాల్సి ఉంది. అయితే ఇక్కడే పలువురు అధికారులు తమ తెలివిని ప్రదర్శించి అభివృద్ధి పేరుతో బినామీ కాంట్రాక్టర్ల పేరిట అడ్డగోలుగా కోట్లాది రూపాయల బిల్లుల ఫైల్స్‌ను జీహెచ్ఎంసీకి సమర్పించారు. ఇందుకు ఉదాహరణే బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి అధికారులు సమర్పించిన ఫైల్స్. సుమారు 232 పనులకు సంబంధించి రూ.10 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని వాటిలో వివరించారు. వాటర్ బాటిల్స్, దిన పత్రికలు, పేపర్ ప్లేట్లు, టీ, బిస్కెట్లు, డ్రైఫూట్స్, మొక్కలను పెంచడం, మొక్కలకు రంగులు వేయడం, ఫాగింగ్ మిషన్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు, కుర్చీలు, టేబుల్స్, జేసీబీ, స్వచ్ఛ సర్వేక్షన్ ఫ్లెక్సీల తయారీ, బతుకమ్మ, బోనాల ఉత్సవాలు, తెలంగాణ వజ్రోత్సవాల లాంటి కార్యక్రమాలకు సంబంధించిన ఖర్చులను ఒకటికి రెండింతలు చేసి పెద్ద మొత్తంలో జీహెచ్ఎంసీకి సమర్పించారు.

విచారణ జరపాలి

అయితే ఈ పనుల్లో బినామీ కాంట్రాక్టర్ల పేర్లతో అధికారులే తప్పుడు లెక్కలు అందించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో సివిల్ ఇంజినీర్లపై తీవ్రమైన ఆరోపణలు రావడంతో స్పందించిన ఆయా కాంట్రాక్టర్లు అసలు గుట్టు లాగే ప్రయత్నం చేశారు. బడంగ్ పేట కార్పొరేషన్‌లో అధికారులు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని, విజిలెన్స్ విచారణ జరిపి అవినీతి అక్రమాలను బయపెట్టాలని ఓ సివిల్ కాంట్రాక్టర్ ప్రభుత్వంతో పాటు జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. శానిటేషన్‌లోని పలువురు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. అవినీతికి సహకరించిన కాంట్రాక్టు ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి బిల్లులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

భారీ అవినీతి ఆరోపణలు

ఇటీవల విలీనమై మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఆర్థిక లావాదేవీల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాల ఆరోపణలు రావడంతో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులను తాత్కాలికంగా పక్కనపెట్టినట్లు సమాచారం.

చంద్రగ్రహణం.. యాదగిరి గుట్ట ఆలయం మూసివేత



ప్రతిపక్షం, హైదరాబాద్, మార్చి 3: సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు దేవాలయాలను మూసివేశారు. అందులో భాగంగా ప్రసిద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఉదయం 7 గంటలకు ఆలయ అర్చకులు, అధికారులు సమక్షంలో మూసివేశారు. బుధవారం ఉదయం 3 గంటల వరకు ఆలయం మూసే ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు తెలిపారు. రేపు ఉదయం 3 గంటల తర్వాత సంప్రోక్షణ, ఆలయ శుద్ధి, నిత్య పూజలు చేసి స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతిస్తామని వివరించారు. టీటీడీ అధికారులు చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయాన్ని మూసివేశారు. చంద్రగ్రహణం కారణంగా సుమారు 10.30 గంటల పాటు ఆలయం మూసివేత ఉంటుందని ప్రకటించారు. ఉదయం 9 గంటలకు శ్రీవారి గర్భాలయం, మహాద్వారాన్ని అర్చకులు మూసివేశారు. మధ్యాహ్నం 3.20 నుంచి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణ కాలం ఉండనుంది. తిరుమలలో ఉదయం 9 గంటలకు అన్నవితరణ కేంద్రాల్లో ప్రసాదాల తయారీ నిలిపివేశారు. సాయంత్రం గ్రహణం వీడాక శుద్ధి, పుణ్యాహవచనంతో దర్శనాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. నేటి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ అనుమతిని టీటీడీ నిరాకరించింది.



విద్య ద్వారా సాధికారత కల్పించడమే లక్ష్యం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు
- వైద్య విద్యార్థులకు చెక్కుల పంపిణీ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, మార్చి 3: వెనుకబడిన వర్గాల ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్య ద్వారా సాధికారత కల్పించడమే లక్ష్యమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడుగురు వైద్య విద్యార్థులకు విద్యా సహాయ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, లక్ష్మారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మొత్తం 122 మంది వైద్య విద్యార్థులకు వారి విద్యా ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఇది కేవలం దాన ధర్మం కాదని, భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థలో పెట్టుబడిగా భావించాల్సిన కార్యక్రమమని అన్నారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువతకు ప్రోత్సాహం అందిస్తూ, విద్య ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల స్థాపనతో "వైట్ కోట్ విప్లవం" సాకారమైందని పేర్కొన్నారు. దీని ఫలితంగా వైద్య విద్యా అవకాశాలు విస్తరించి, ప్రభుత్వ వైద్య సేవలు మరింత బలోపేతం అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, మహేష్ గౌడ్, వంజరి ప్రవీణ్, కరిపే పిల్లి నాగరాజు, బోసాని పవన్ కుమార్, దయాకర్ రెడ్డి, శ్రవణ్, రఘువరన్, నాని, రాజేష్ గౌడ్, కడిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



హలో జగ్గా జీ.. హౌ ఆర్ యూ?

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని పలకరించిన రాహుల్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, మార్చి 3: తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరైన విషయం తెలిసిందే. డీసీసీ అధ్యక్షుల సమావేశానికి ముందు కాంగ్రెస్ పీఏసీ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరయ్యారు. సమావేశం ముగించుకుని రాహుల్ గాంధీ వెళ్తున్న సందర్భంలో ఆయన కారు వద్దకు చేరుకోగానే ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ అక్కడే ఉన్న జగ్గారెడ్డిని చూసి 'రాహుల్ జీజగ్గన్న ఈజ్ హియర్'.. అంటూ రాహుల్ గాంధీకి చెప్పారు. వెంటనే రాహుల్ గాంధీ జగ్గారెడ్డి వైపు చూసి చేతిని గట్టిగా పట్టుకుని హాయ్ జగ్గా జీ.. హౌఆర్ యూ అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం కార్లో ఎక్కి వెళ్లిపోయారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- సీఎంకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, మార్చి 3: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. మార్చి16 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రజలకు ఆర్థిక వాస్తవాలు వెల్లడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 ప్రధాన గ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చిందని గుర్తు చేసిన కిషన్ రెడ్డి, ఆ హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని ఆరోపించారు. ఖజానాలో నిధుల లేమి ఉందని పేర్కొంటూనే, కాంగ్రెస్ పార్టీ అవసరాలకు భారీ మొత్తాలు ఇవ్వగలమని వ్యాఖ్యానించడం విరుద్ధంగా ఉందన్నారు.

కేంద్ర నిధుల వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి

2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర సహాయం అందించిందని లేఖలో పేర్కొన్నారు. అందులో రూ.2.5 లక్షల కోట్ల పన్నుల వాటా, రూ.1.85 లక్షల కోట్ల రహదారి నిర్మాణం, రూ.36,000 కోట్లకు పైగా రైల్వే కేటాయింపులు, రూ.40,000 కోట్ల ఉపాధి హామీ నిధులు, రూ.50,000 కోట్ల ఉచిత రేషన్ బియ్యం, రూ.14,000 కోట్ల పీఎం కిసాన్, రూ.80,000 కోట్ల ఎరువుల సబ్సిడీ తదితరాలు ఉన్నాయని వివరించారు. అదనంగా కనీస మద్దతు ధర కింద వరి, పత్తి కొనుగోళ్లకు భారీ నిధులు చెల్లించామని పేర్కొన్నారు.

ఎస్ఏఎస్సీఐ పథకం కింద..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో ప్రారంభించిన " ఎస్ఏఎస్సీఐ పథకం కింద తెలంగాణకు 2020-21 నుంచి 2025-26 వరకు రూ.10,000 కోట్లకు పైగా వడ్డీరహిత రుణాలు అందాయని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్లు, మూసీ నది అభివృద్ధి వంటి అనేక ప్రాజెక్టులు అమలయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలు, సంక్షేమ పథకాలు, వడ్డీ చెల్లింపులకే రుణాలపై ఆధారపడుతోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. 2014లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రం ప్రస్తుతం అప్పుల భారంతో కుదేలైందని, పెరుగుతున్న తలసరి అప్పు రాష్ట్ర ఆర్థిక దుస్థితిని సూచిస్తోందని అన్నారు.



ఉద్యమకారులకు బీఆర్ఎస్ రాజ్యసభ ఇచ్చిందా?

- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, మార్చి 3: తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియా చిట్‌చాట్లో మాట్లాడారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని, రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు.

మావోయిస్టులు వస్తే ఆహ్వానిస్తాం..

నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని,లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



ప్రభుత్వ ఆలోచనలు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయండి

- ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, మార్చి 3 : ప్రజా ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ తదితర జిల్లా కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఈ సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేర్చవలసిన బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ప్రజాపాలనలో ప్రజా కేంద్రంగా పాలన సాగాలని , ప్రజలకు మేలు చేసే పనులనే చేపట్టాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని, ఒక టీమ్ లాగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు.



రేవంత్ 'దోపిడీ పాలన'లో కుప్పకూలిన విద్యా వ్యవస్థ

- బంకర్ బెడ్ల కొనుగోలులో ₹100 కోట్ల కుంభకోణం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ సంచలన ఆరోపణలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, మార్చి 3: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీలో 5 ఏళ్ల లా కోర్సు పరీక్ష, 3 ఏళ్ల లా (హానర్స్) కోర్సు పరీక్ష లకు ఒకే ప్రశ్నాపత్రం ఇవ్వడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని శ్రవణ్ పేర్కొన్నారు. వేర్వేరు కోర్సులకు ఒకే పేపర్ ఇవ్వడం విద్యార్థుల పట్ల అన్యాయమని అన్నారు. బంకర్ బెడ్ల కొనుగోలులో అవినీతి ఆరోపణ గురుకుల పాఠశాలల కోసం బంకర్ బెడ్ల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. మార్కెట్ ధర ప్రకారం సుమారు ₹60 కోట్లకు రావాల్సిన బెడ్లను ₹160 కోట్లకు కొనుగోలు చేసి ₹100 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. గుజరాత్‌లో బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న కంపెనీలకు టెండర్లు కట్టబెట్టిన అంశాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు.విద్యా కమిషన్ నివేదికపై విమర్శలుప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ నివేదిక పేద విద్యార్థులకు నష్టం కలిగించేలా ఉందని శ్రవణ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు ₹10,000 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని నిలిపివేశారని ఆరోపించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతలను ఖండిస్తూ, శారదా పీఠం భూముల వ్యవహారంలో కూడా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, ప్రభుత్వం వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు.

“



మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతతో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరుగుతుండటంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పరిస్థితులు అదుపులోకి వచ్చాక గతంలో కంటే కూడా తగ్గుతాయని భావిస్తున్నా. ఇరాన్‌పై ఇప్పుడు దాడి చేయకపోతే అణుయుద్ధం వచ్చేది. ఇరాన్‌పై దాడుల్లో సహకరించని స్పెయిన్‌తో ట్రేడ్ రద్దు చేసుకుంటాం.

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ఓపెన్ వాయిస్

మసకబారుతున్న కమ్యూనిస్టుల ప్రభ

పశ్చిమ బెంగాల్ రాజకీయ చరిత్రలో 34 ఏళ్ల పాటు తిరుగులేని శక్తిగా వెలిగిన వామపక్ష కూటమి, అధికారం కోల్పోయాక తిరిగి కోలుకోలేనంతగా బలహీనపడటం భారత రాజకీయాల్లో ఒక హెచ్చరిక. కమ్యూనిస్టుల తొలినాళ్ల విజయానికి భూసంస్కరణలు వెన్నెముకగా నిలిచాయి. పేద రైతులకు భూమిని పంచడం ద్వారా వారు పటిష్టమైన ఓటు బ్యాంకును సృష్టించుకున్నారు. అయితే, కాలక్రమేణా ఆ భూమి చిన్న చిన్న ముక్కలై, వ్యవసాయం లాభసాటిగా లేక యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం ప్రారంభమైంది. వ్యవసాయంపై ఆధారపడిన పాత తరం తర్వాత వచ్చిన కొత్త తరం ఆకాంక్షలను గుర్తించడంలో సిపిఎం విఫలమైంది.దాదాపు మూడు దశాబ్దాల పాలన తర్వాత, రాష్ట్రంలో పారిశ్రామికీకరణ అవసరమని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య వేగంగా అడుగులు వేశారు. అయితే, టాటా నానో ప్లాంట్ కోసం సింగూర్‌లోనూ, కెమికల్ హబ్ కోసం నందిగ్రామ్‌లోనూ బలవంతంగా భూసేకరణ చేపట్టడం పార్టీకి శాపమైంది. వ్యవసాయం మన పునాది.. పరిశ్రమ మన భవిష్యత్తు అనే నినాదం క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరలేదు. ఫలితంగా, తమను నమ్ముకున్న రైతాంగం తమకు వ్యతిరేకంగా మారుతుంటే కమ్యూనిస్టులు గ్రహించలేకపోయారు.సుదీర్ఘ పాలన వల్ల పార్టీ క్యాడర్‌లో విపరీతమైన అహంకారం పెరిగింది. గ్రామాలు, పట్టణాల్లో చిన్న చిన్న సమస్యల నుండి పోలీసు స్టేషన్ల వరకు అంతా పార్టీ కనుసన్నల్లోనే నడిచేది. ఈ పార్టీతంత్రం సామాన్య ప్రజలకు భారంగా మారింది. చివరకు మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ మామతిమానుష్ అంటే తల్లినేలప్రజలు నినాదంతో ప్రజల్లోకి వెళ్లినప్పుడు, కమ్యూనిస్టుల ఉక్కుకోటలు పేకమేడల్లా కూలిపోయాయి .2011లో అధికారం కోల్పోయిన తర్వాత, కమ్యూనిస్టుల ఓటు బ్యాంకును మమతా బెనర్జీ తన సంక్షేమ పథకాలతో పూర్తిగా తనవైపు తిప్పుకున్నారు. 2019 ఎంపీ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలు ఒక్క సీటు కూడా గెలవలేక సున్నాకే పరిమితం కావడం వారి దయనీయ స్థితికి అద్దం పడుతోంది. శ్రామిక వర్గ జయకేతనం 'ఎర్రజెండా'భారత్‌లో శతవసంతాలుదాటి నూరేళ్ళ పండుగ జరుపుకుంటోంది. 1925డిసెంబర్ 25నపుట్టిన భారత కమ్యూనిస్ట్ పార్టీ ఈ ఏడాదితో వందేండ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. 1919లో రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యూమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐకి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. భారత స్వాతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేయడంతో పాటు బొంబాయి డాక్ కార్మికుల సమ్మె లాంటి చారిత్రక తిరుగుబాటుకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించింది. భారత దేశం కంటే ఆలస్యంగా ఎర్రజెండా ఆవిర్భావం జరిగిన పొరుగు దేశం చైనాలో మావో నేతృత్వంలో 1949లోనే విప్లవం విజయవంతమైంది . అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకి రాగలిగినప్పటికీ ఇండియాలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణ దశలోనే ఉంది.ఆంధ్రమహాసభ కార్యక్రమం లో రహస్యంగా ప్రవేశించి గ్రంధాలయ ఉద్యమం,రాత్రి బడులు లాంటి చిన్న చిన్న సంస్కరణలు ద్వారా రైతాంగ ఉద్యమానికి పునాదులు వేసింది. చివరకు అది 'తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం' గా మారి ఐదు లక్షల గ్రామాలకు ఎర్రజెండా విస్తరించింది."దున్నే వానికే భూమి"కీలక నినాదం ను ముందుకు తేవడం ద్వారా దేశంలో భూసంస్కరణలు అమలు జరపడానికి కమ్యూనిస్టుల పోరాటమే మూలం. ఒకానొక దశలో జ్యోతిబస్ కు సంకీర్ణ రాజకీయాల్లో ఆ అవకాశం వచ్చినప్పటికీ సైద్ధాంతిక వెలుగు లో ఆనాటి సిపియం పార్టీ తిరస్కరణ తో ఆ అవకాశం చేజారింది. నూరేళ్ళ కమ్యూనిస్టు పార్టీ ప్రయాణం లో కష్టాలు,కన్నీళ్ళతో నే ఎర్రజెండా చరిత్రను నిలబెట్టుకుంది.కార్మికవర్గంలోనూ, రైతాంగం లోనూ నీతి, నిజాయితీ లతో ఉద్యమాలు నిర్మించి అనేకమైన త్యాగాలతో,రక్త తర్పణాలతో చారిత్రిక చాళ్ళను నిర్మించుకుంది ఎర్రజెండా, భారతదేశంలో కాల,మాన పరిస్థితులు, శత్రువులను అంచనా వేయడంలో,సరైన పోరాటం పందాలను ఎన్నిక చేసుకోవడంలో విఫలం అయిన కమ్యూనిస్టు పార్టీ, వివిధ రకాల సూత్రీకరణలతో అతివాద,మితవాద తప్పిదాలకు గురై చీలికలు,పేలికలుగా మారి తనకు తానే బలహీనం అయ్యింది. సైద్ధాంతిక గందరగోళం మధ్య సరైన పంథాలో పయనం సాగించలేకపోయిన భారత కమ్యూనిస్ట్ పార్టీ 1964లో రెండుగా చీలింది.

ప్రతిపక్షం
హైదరాబాద్
బుధవారం
04.03.2026

సత్యమేవ జయతే.. అసత్యమేవ హారాతే!

ఢిల్లీ లిక్కర్ కేస్ దేశం లో రాజకీయాలను కుడిపేసింది. బీజేపీ పార్టీ దుర్మార్గపు, దుర్బుద్ధి చర్యలకు అద్దం పట్టింది. దేశం లో ప్రతిపక్షాల గొంతు నొక్కడం కోసం ఎంతకైనా దిగజారుతం అని ఇట్లాంటి చౌక బారు కేసులు పెట్టి, కోర్ట్ లముందు నిరూపించలేక, ఆధారం లేని కేసులు పెట్టి, ప్రాధమిక ఆధారాలను కూడా చూపెట్టలేక ఒడిపొయ్యి దేశ ప్రజలముందు కేంద్రం (బీజేపీ)దోషి గా నిలబడింది



డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్
8886666006

దేశ చరిత్ర లో తొలి సారిగా ఇన్వెస్టిగేషన్ చేసిన సిబిఐ సంస్థ ను, దర్యాప్తు అధికారాలను కోర్ట్ తీవ్రంగా మందలించి, వారిపైన డిపార్ట్మెంటల్ విచారణకు ఆదేశించారు. అంటే వారి విశృంఖలత్వం కేంద్రం చేతిలో పావులుగా మారి ఎంతటి నీచనికైనా ఓడిగడతాం అని నిరూపితం అయ్యింది. ఎటువంటి ప్రాధమిక ఆధారాలు లేకుండా కేవలం ఒక అప్రూవర్ నోటి మాటల ఆధారంగా, ఒక ప్రభుత్వ అధికారి కుల్దీప్ సింగ్ ను నిధితుడిగా చేర్చడం పైన కూడా కోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతటి బలహీనమైన కేసును నమోదు చేసి, 23 మంది జీవితాలతో వారికీ సమాజం లో ఉన్న గౌరవ మర్యాదలతో ముదున్నర సంవత్సరాలనుండి వారిని మానసికంగా, శారీరకంగా, రాజకీయంగా, సామజికంగా వేధించింది కేంద్ర ప్రభుత్వం వారి దర్యాప్తు సంస్థలు ED, CBI లు రెండు కూడా వారి జేబు సంస్థలే అన్న అభిప్రాయాన్ని ఈ కేసు తో నిరూపించుకుంది బీజేపీ. ఒకరకంగా వారి ప్రాధమిక హక్కులకు వ్యక్తి గత స్వేచ్ఛ కు విగాతం కలిగించారు. ఇక పోతే (పీఎంయల్ఏ) చట్టం కింద సుదీర్ఘ కాలం జైలు లో ఉంచాటాన్ని కోర్ట్ తప్పు పట్టింది. రాజ్యాంగ హక్కులకు విగాతం గా కోర్ట్ భావించింది. రుజువు కానీ ఆరోపణలతో నిరవదికంగా బెయిల్ కూడా ఇవ్వకుండా జైలు లో ఉంచాటాన్ని వారి వ్యక్తిగత స్వేచ్ఛ ను హరించటాన్ని తీవ్రంగా పరిగణించింది. ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛ కు భంగం కలిగించాటాన్ని, గడిచిన ఆ కాలాన్ని, నష్టపోయిన ఆ క్షణాల్ని ఏది కూడా భర్తీ చేయలేదు అని భావిస్తు,కోర్ట్ తుది తీర్పును ఇచ్చింది. అంతే కాకుండా సిబిఐ, ఈడి లు పొందుపరిచిన కేసులో ప్రాంతీయ అసమానతలను తీవ్రంగా పరిగణించింది కోర్ట్. సౌత్ గ్రూప్ అని పేరుపెట్టడాన్ని ప్రాంతీయ వివక్షత కాదా అని కోర్ట్ ప్రశ్నించింది. తెలంగాణ ఆడబిడ్డ ఈ ప్రాంత అస్తిత్వ ఉద్యమలకు, ఆయువు పోసి పోరాడిన శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క ను బీజేపీ తీవ్రంగా వేధించింది. సుమారు ఐదు నర నెలలు ఇటు పిల్లలకు దూరం చేసి, కుటుంబానికి, ప్రజలకు దూరం చేసి కన్నా వాళ్లకు దూరం చేసి చెయ్యని నేరానికి తిహార్ లాంటి జైలు లో బందించి రాజ్యం తలచుకుంటే ఏమైనా చేయగలదు అని, రాజ్యాంగ విలువల కు తిలోధకాలు ఇచ్చి, ఒక అడిబిడ్డను తీవ్రంగా వేదించారు. అయినా మొక్కవోణి మొండి సంకల్పం తో, ఓర్పు తో, తెగువతో నిను ఇసుమంతా తప్పు కూడ చేయలేదు, కడిగిన ముత్యం ల తిరిగి వస్తాను అని నాడు ప్రకటించి అంతే స్థాయిలో తిరిగి వచ్చింది కవిత అక్క కల్వకుంట్ల కవిత అంటే ఒక బతుకమ్మ, ఒక బోనం ఈ ప్రాంత సాంస్కృతిక ఔనాత్యం కవిత. తెలంగాణ జాగృతి ద్వారా అనేక పోరాటాలను చేసి రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా పని చేసిన కవిత ను అనేక రకాలుగా ఇంట బయట వేధించారు. ఈ తెలంగాణ ప్రాంతం లో మానుకోట లాంటి గిరిజనులు ఎక్కువగా ఉండే జిల్లాల్లో గుడుంబా రక్కసి పాగా వేసి ఉన్నది 30,35 సంవత్సరాల యుక్త వయస్సు లోనే మహిళ లు వితంతువులుగా మారుతున్నారని నాడు జాగృతి ఆధ్వర్యంలో మానుకోట డివిజన్ మొత్తం అవగాహనా కల్పించి గుడుంబా రహిత డివిజన్ గా తీర్చి దిద్దిన చరిత్ర తనది, అలాంటి నాయకురాలిని మహిళ అనికూడా చూడకుండా లిక్కర్ కేస్ లో ఇరికించటం విడ్డురం గా తెలంగాణ సమాజం భావించింది. ఎప్పటికి అప్పుడు లీకులు ఇస్తూ నిజమేనేమో చేస్తే చేసి ఉండొచ్చు అనే దానిని తెలంగాణ సమాజం లో ఎస్టాబ్లిష్ చేసింది నాడు బీజేపీ కాంగ్రెస్ పార్టీ లు, 48 నుండి 52 డిగ్రీలా ఉష్ణగ్రతల మధ్యన మన ఆడబిడ్డ ను పెట్టి తీవ్రమైన మానసిక, శారీరక వేదనకు గురి చేసారు. సుప్రీం కోర్ట్ ధర్మాసనం జస్టిస్ గావాయ్ గారు వచ్చి బెయిల్ ఇచ్చే సమయానికి కవిత గారు ఆరోగ్య పరంగా తీవ్రంగా క్షినించి పోయారు. బెయిల్ అనంతరం ఇంటికి చేరుకున్నాక కూడా వారు కోలుకోవటానికి 3నెలల సమయం పట్టింది. తీవ్రమైన అనారోగ్య



సమస్యలు చుట్టూముట్టిన చలించనీ గుండె దైర్యం కవిత అక్క ది. జైలు లో ఉన్నప్పుడు ములకత్ కోసం నాయకులు కార్యకర్తలు వెళ్ళినప్పుడు కూడా తిరిగి వారికే దైర్యం చెప్పి దర్మం గెలుస్తది దైర్యం గా ఉండండి అని చెప్పి పంపిన గంభీరా స్వభావం కవిత ది. తన బాధను పంటికింద బిగపట్టుకొని కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపిన దిశాలి కవిత. ఒక మహిళ తన ఇంటిని పిల్లల్ని కుటుంబాన్ని దూరం అయితే ఎంతటి మానసిక క్షోభ అనుభవిస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు, అంతటి బాధను, దుఃఖన్ని కవిత దిగమింగుకుంది. మరో వైపు బీఆర్ఎస్ పార్టీ ఈ తీర్పు తరువాత కూడా తనకు కలిగిన ఈ కాస్త సంతోషాన్ని కూడా మిగల్చొద్దని భావించిందో ఏమో కేటీఆర్ గారు ఈ తీర్పును స్వాగతిస్తూ వారి పార్టీ ఓటమి కి ఈ కేసు కారణం అని వారి అసమర్ధత ను కవిత మేడలో వేసే ప్రయత్నం చేసారు. ఇంత జరిగి తను పార్టీ కోసం కెసిఆర్ గారి కోసం చెయ్యని నేరానికి జైలు జీవితం గడిపి వస్తే, ఇంకా వారి కుట్ర కొనాలను వక్ర బుద్ధులను ప్రదర్శిస్తూ ట్వీట్ వేయడం నిజంగా జాగృతి శ్రేణులను బాధించింది. ఈ కేస్ లో కవిత కు క్లీన్ చీట్ రావడం తో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పూర్తిగా అంతర్మధనం లో పడింది అన్నది వాస్తవం. 26 సంవత్సరాల ఉద్యమ పార్టీ, పదేళ్లు ప్రభుత్వం లో ఉన్న పార్టీ, తెలంగాణ రాష్ట్రము ను తెచ్చిన పార్టీ ఒక వ్యక్తి మీద కేస్ తో బలహీన పడే స్థాయిలో ఉంటదా? ఇది రాజకీయ ప్రేరేపిత కేసు అని అంటున్న BRS ఈ కేసు తప్పుడు కేసు, అని రాజకీయంగా బలంగా ప్రజల్లోకి ఎందుకు తీసుక పోలేక పోయింది. కేసుల ను చూసి జనం ఓట్లు వేస్తారా ఆలా అయితే ఓట్ కి నోట్ కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి పార్టీని గెలిపించుకొని ముఖ్యమంత్రి ఎలా కాగలిగాడు? BRS సమాధానం చెప్పగలదా? ముమ్మాటికీ ఈ కేసుకు మీ ఓటమి కి ఏ మాత్రం సంబంధం లేదు అన్నది వాస్తవం, కేవలం మీ అహంకారం, ప్రతిపక్షలు ఉండకూడదనే మీ నిరంకుశత్వం, పార్టీ ల CLP లకు CLP లను విలీనం చేసుకొని ప్రతిపక్షలను లేకుండా చేసిన మీ రాజరికం మిమ్మల్ని ఓడించింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాదా కవిత అరెస్ట్ అయ్యింది మరి MP ఎన్నికల్లో ఎవరు కారణం? దుబ్బాక లో, జూబ్లీహిల్స్ లో, కంటోన్మెంట్ లో ఎవరు కారణం?
ఎస్ ఎస్ సీ నుండి టీజీపీఎస్సీ దాకా అంత ఉదాసినమైన విధానాలతో పేపర్ల లీకులు, ప్రవళిక లాంటి గిరిజన బిడ్డ ఉద్యోగం రాక ఆత్మ హత్య చేసుకుంటే ఆ బిడ్డ అసలు టీజీపీ ఎస్సీలో రిజిస్ట్రేషన్ కూడా చేసుకోలేదని అవమానించటం, ఈటెల రాజేందర్ లాంటి బీసీ నాయకుడిని బయటకు పంపి ఓడగొట్టడానికి దళిత బంద్ పట్టుకొని వచ్చి కొన్నికుటుంబాలకు ఇచ్చి మరికొందరికి లబ్ది చేకూర్చాక పోవటం, ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వకపోవటం, బీసీ బంద్ ప్రవేశ పెట్టి కొందరికే ఇవ్వటం, అత్యాచార ఆరోపణలు ఉన్న వాళ్లకు పట్టపగలు న్యాయవాదా దంపతులను నరికి చంపిన హత్యాకోరులకు, భూములను కబ్జా చేసిన కబ్జా కోరులకు మళ్ళీ టికెట్స్ కేటాయించటం, ప్రజాస్వామిక నిరసనలు వినిపించే ఇందిర పార్క్ లాంటి వేదికలను ఎత్తి వేయటం, గద్దర్ లాంటి ప్రజల మనుషులను అవమానించటం, ఉద్యమకారులను ఉగ్రవాదుల్లా చిన్న చూపు చూడటం, ఖమ్మం లో మిర్చి రైతులకు బేడీలు వేయటం ఇలా చెప్పుకుంటూ పోతే మీ ఓటమికి కాదు ఏది అనర్థం అన్నట్టుగా తప్పుల మీద తప్పులు చేసి కేవలం లిక్కర్ కేస్ ద్వారానే ఓడిపోయినం అని చెప్పటం మీ అసమర్ధత కవిత పైన మీ అక్కసు ను మరోసారి బయట వేసుకున్నారు. యత్ర నార్యంస్తు పూజ్యతే తత్ర రమంతి దేవత అంటారు ఎక్కడైతే స్త్రీ నీ పూజిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని కానీ బీఆర్ఎస్ పార్టీలో స్త్రీ లకు గౌరవం ఉన్నదా కనీసం తొలి ప్రభుత్వం లో మంత్రి పదవి ఇయ్యని పార్టీ నేడు ఇంటి ఆడబిడ్డను బయటకు నెట్టి వేసిన పార్టీ మిమ్మల్ని మహిళలు కూడా నమ్మే పరిస్థితులు భవిష్యత్ లో కూడా లేవనేది సుస్పష్టం. నిరంజన్ రెడ్డి, కృష్ణ రావు లాంటి వాళ్ళు కవిత ను లిక్కర్ రాని అని మాట్లాడినప్పుడు మాట్లాడని పార్టీ, కనీసం లిక్కర్ కేసు అయినప్పుడు ఒక్క పెద్ద నాయకుడు అయినా ఒక్క ప్రెస్ మీట్ పెట్టి ఖండించని మీకు కవిత గారి విషయం లో స్పందించే అర్హత కూడా ఇప్పుడు లేదు అని ప్రజలే భావిస్తున్నారు. జరగబోయే రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికీ జాగృతి ఒక పెద్ద ప్రాంతీయ పార్టీ గా రూపాంతరం చెంది మీ పాపాలను కడిగివేయటం ఖాయంగా కనిపిస్తున్నది.

(వ్యాసకర్త తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి)

వస్త్రం- ఒక సజీవ చరిత్ర



అదితీ శ్రీవాస్తవ



దుస్తులు ఒక కథను ఎలా చెప్పగలవు? మనం ధరించేవి కేవలం ఒక అందమైన ఎంపిక మాత్రమేనా? లేక మన నమ్మకాలను, అనుభవాలను ప్రతిబింబించే సాక్ష్యాలా? ఒక డిజైనర్‌గా నా పనిని మలిచేటప్పుడు, ముఖ్యంగా నేటి సామాజికరాజకీయ పరిస్థితుల్లో 'గుర్తింపు' (identity) ప్రధాన చర్చగా మారిన తరుణంలో ఈ ప్రశ్నలు నన్ను ఎప్పుడూ ఆలోచింపజేస్తుంటాయి. ప్రస్తుత కాలపు వాదనలతో ముడిపడాలంటే, ఈ ప్రపంచంలో మన స్థానం ఏమిటో తెలుసుకోక తప్పదు. ఆ ప్రభావం మనం ధరించే దుస్తుల పై కూడా ఖచ్చితంగా ఉంటుంది.
దీని గురించి ఆలోచిస్తున్నప్పుడు, భారతదేశ వలసవాద చరిత్ర నాకు పదేపదే గుర్తొచ్చింది. ఆ కీలక ఘట్టం వంద కోట్ల మంది ప్రజల గుర్తింపును ఎలా మార్చేసిందో అర్థమైంది. నేను నేర్చుకున్న డ్రెస్ మేకింగ్, టైలరింగ్ కళల్లో.. నేను పెరిగిన వాతావరణంలోని భారతీయ మ్యాక్సిమలిజం (maximalism), చీర కట్టులోని డ్రేపరీ వంటివి నా పనిలో సహజంగానే భాగమయ్యాయి. కానీ, పాశ్చాత్య ఫ్యాషన్ ప్రపంచంలోని 'దేశీ డిజైన్' రాజకీయాల గురించి ఆలోచించినప్పుడు వాటికి కొత్త అర్థం దొరికింది. అవి మన ప్రాచీన సంప్రదాయాలకు నిశ్శబ్ద ప్రతినిధులుగా ఉన్నాయి. బ్రిటిష్ రాజ్ కాలంలో లాగే, ఇప్పుడు కూడా ఈ పద్ధతులను పాశ్చాత్యులు అనుభవిస్తున్నారు గానీ, వాటి మూలాలతో ఉన్న అనుసంధానం మాత్రం తెగిపోయింది. నా ఇద్దరు నానమ్మలు వలస భారతదేశంలో పెరిగారు. ఆధునిక భారతీయ గుర్తింపును రూపొందించిన అధికారం, ప్రతిఘటన, మనుగడల సంక్లిష్ట కథ నన్ను ఆకర్షించింది. నా చిన్నతనంలో వారి ఇళ్లలో చూసిన జ్ఞాపకాలు——మహోగని పెట్టెల్లోని ముత్యాలు, పాతబడిన లేస్ కర్టెన్లు, కాశ్మీరీ టేకుపై చెక్కిన పూల డిజైన్లు, వెండి సామాగ్రి——ఇవన్నీ నా డిజైన్లకు పునాది అయ్యాయి.

సేఫ్టీ పిన్: బంధనం.. తిరుగుబాటు

నా కలెక్షన్ ఆవిర్భావం పూర్తిగా సేఫ్టీ పిన్‌లతో చేసిన ఒక 'టాప్', నేను సేకరించిన ఆక్సిడైజ్డ్ బ్లాక్ మెటల్ జ్యువెలరీతో మొదలైంది. ఆ మెటల్ వర్క్ ముత్యాలతో కలిసి ఒక సున్నితమైన పంజరంలా తయారైంది. ఇది వలసవాదంలో చిక్కుకున్న 'బంగారు పక్షి' (భారతదేశం) కి ఒక రూపకం. అణచివేత ఎంత క్రూరమైనదో, దాని పునాది అంత బలహీనమైనదని చెప్పడమే నా థీసిస్ సారాంశం. చీర కట్టులో ఒక సామాన్యమైన సేఫ్టీ పిన్ పాత్ర ఎంతో కీలకం. ఫ్యాషన్ ప్రపంచంలో సేఫ్టీ పిన్‌లు తిరుగుబాటుకు చిహ్నాలు కూడా. నా స్వగ్రామమైన హైదరాబాద్‌కు ఒక ప్రేమలేఖగా, ఈ డిజైన్‌లో ముత్యాలను, ఆక్సిడైజ్డ్ జ్యువెలరీని ఉపయోగించాను. ఇది తరతరాలుగా సేకరించిన నగల్లా ఒక సహజ రూపంలో కనిపిస్తుంది.

చీర: మనుగడకు ప్రతిరూపం

చరిత్రలో ఎన్నో మార్పులను తట్టుకుని నిలిచిన వస్త్రం 'చీర'. నా కలెక్షన్‌లో చీర యొక్క మడతలు 'మనుగడ'కు నిదర్శనంగా నిలిచాయి. నా రెండవ లుక్ కోసం, ఒక బనారసి సిల్క్ చీరను కత్తిరించి, ఒక బిగుతైన కోర్సెట్ (corset) గా మార్చాను. ఒక ప్రాచీన కళారూపాన్ని ముక్కలు చేసి బంధించడం అనేది వలసవాద హింసను ప్రతిబింబిస్తుంది. అది చూడటానికి పదునుగా ఉన్నా, దాని వెనుక ఉన్న ఆవేదన స్పష్టంగా కనిపిస్తుంది.

ముగింపు

ఫ్యాషన్ అనేది ఒక రాజకీయ కళారూపం. దుస్తులను వాటి నేపథ్యం నుండి విడదీయడం అసాధ్యం. వలసవాదం వల్ల మనం కోల్పోయిన చేనేత వస్త్రాలను, పద్ధతులను పునరుద్ధరించడం నా ప్రధాన లక్ష్యం. వస్త్రం కేవలం శరీరాన్ని అలంకరించేది మాత్రమే కాదు, అది జ్ఞాపకాలను భద్రపరిచే ఒక నిధి. భారతదేశ వలస చరిత్ర కేవలం పుస్తకాల్లోనే లేదు; అది మన వారసత్వ సంపదలో, నేత పద్ధతులలో, ఒకరి నుండి మరొకరికి అందే నైపుణ్యాలలో నిక్షిప్తమై ఉంది. ఈ చారిత్రక చిహ్నాల ద్వారా, గుర్తింపును తుడిచిపెట్టే ప్రయత్నానికి, దానిని కాపాడుకునే తపనకు మధ్య ఉన్న సంఘర్షణను నేను చూపించాలనుకున్నాను. నా ప్రతి వస్త్రం ఒక పురాతన అవశేషం.. ఒక తిరుగుబాటు.

'కార్మికుల భద్రతకోసం.. జాతీయ భద్రతా దినోత్సవం'



గడప రఘుపతిరావు
9963499282

ప్రతీ దేశం నేడు పారిశ్రామిక రంగం వైపు దృష్టి సారించి విశ్వవ్యాప్తంగా అభివృద్ధి చెందాలని భావిస్తోంది.ఈ క్రమంలో పరిశ్రమలను స్థాపించి, ఉపాదికల్పిస్తూ దేశప్రగతికి బాటలు వేస్తోంది. అయితే కర్మాగారాలలో జరిగే పేలుడుప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలు వంటివి నిత్యం సంభవిస్తునే ఉన్నాయి. పనిచేసేందుకు వెళ్ళినవారు తిరిగి క్షేమంగా ఇంటికీ వస్తారో లేదో అన్న ఆందోళనతో కుటుంబసభ్యులు బతక వలసి వస్తుంది. దురదృష్ట వశాత్తు కుటుంబ పెద్దకు ఏదైనా ప్రమాదము జరిగితే లేదా ప్రమాదములో మరణించినా ఇక ఆ కుటుంబము మొత్తము కోలుకోనివిధంగా దెబ్బతింటుంది. అందుకే ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా భద్రతను పాటించాలి. ప్రతి కార్మికుడూ తానుతీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటే, సూచించిన పద్ధతులను పాటిస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక ప్రగతి పెరుగుచున్న కొద్దీ , ఆ పరిశ్రమలతో పాటు ప్రమాదాలూ కూడా పెరుగుచున్నాయి. ఉద్యోగులు, కార్మికులు, ఇతర ప్రజలు భద్రత, ఆరోగ్య రక్షణను తమ జీవితంలో భాగంగా నిర్వర్తించుకునేలా చేయడం కోసం, భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడంకోసం ప్రతి సంవత్సరం "జాతీయ భద్రతా దినోత్సవం"ను మార్చి 4న జరుపుకుంటున్నారు. భారత దేశంలో పారిశ్రామిక కేంద్రమైన ముంబై లో కార్మికుల భద్రత గురించి చర్చ మొదలై,1962 లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమా వేశములో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలమీద, ప్రమాదాల పట్ల అప్రమత్తత పెంచాలంటే చేయవలసిన ప్రచారము పైన , కార్మికులలో భద్రతపట్ల అవగాహన పెంచడం పైన నిర్వహణ కొరకు ప్రభుత్వపరంగా ఒక సంస్థ అవసరమని ఒక నిర్ణయానికి వచ్చారు. ఆ తర్వాత పారిశ్రామిక భద్రతపైన తొలి సమావేశము 1965 లో ఢిల్లీ లో నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు,ఉద్యోగ సంఘాలు,పలు సంస్థల నిర్వాహకులు పాల్గొన్న ఆ సభలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు.డిసెంబర్ లో జరిగిన సమావేశములో నిర్ణయించగా, మార్చ్ 04,1966న జాతీయ భద్రతామండలి ఏర్పడింది. కార్మిక మంత్రిత్వ శాఖ కింద పనిచేసే ఆ మండలి ప్రారంభమయిన మార్చి 04 నే "జాతీయ భద్రతా దినోత్సవం" గా జరపాలని నిర్ణయించారు.ఆ రోజు నుండి వారం రోజులు పాటు భద్రతావారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన పెంచే ప్రయత్నం చేస్తున్నారు. స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ఈ సంస్థ భద్రత,ఆరోగ్యము,పర్యావరణ అంశాలను దేశము లోని వివిధ ప్రాంతాలకు చేరవేయడం ప్రధాన లక్ష్యంగా, పారిశ్రామిక రంగానికి చెందిన వారినందరినీ ఇందులో భాగస్వాములను చేయడం రెండవ లక్ష్యముగా, భద్రత కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్రను గుర్తెరిగి అనుసరింపచేయడం మూడో లక్ష్యంగా ఈ సంస్థ కృషిచేస్తుంది. ఇందులో భాగంగా సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు, ఉద్యోగులు, కార్మికులతో భద్రతా ప్రతిజ్ఞను చేయించడం, ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, అవి జరిగినపుడు ఎలా స్పందించాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఉద్యోగులు, సామాన్య ప్రజలు తమ జీవనవిధానంలో, వృత్తుల్లో భద్రత, ఆరోగ్య రక్షణను ఒక అంతర్గత భాగంగా మలుచుకునేలా చేయడం వల్ల ప్రమాదాలను నివారించ వచ్చని నిరూపించారు. కార్మికుడు కష్టపడ్డప్పటికి ఆనందంగా కుటుంబంతో ఉండాలంటే తప్పకుండా భద్రతానియమాలు పాటించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వాటిన్నింటిపై సరియైన అవగాహన ఉంటే కార్మికులు ఆనందంగా ఉండి, దేశం పురోభివృద్ధిలోకి వస్తుంది. జాగ్రత్తలు పాటించండి....భద్రంగా ఉండండి.



(వ్యాసకర్త రాష్ట్ర ఉత్తమఉపాధ్యాయ అవార్డుగ్రహీత)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
9010223917
ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/
OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008

ప్రాంతీయం

ఘనంగా హోలీ సంబరాలు

- ఉత్సాహంగా పాల్గొన్న పట్టణవాసులు



ప్రతిపక్షం,హుస్నాబాద్, మార్చి 3: హోలీని పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై మంగళ వారం హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ధర్మవీర్ యోగా శిక్షణ సంస్థ, ఎంఎండీ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ వేడుకల్లో మహిళలు, పురుషులు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.నిత్యం పని ఒత్తిడితో బిజీగా ఉండే పట్టణ ప్రజలు హోలీ వేడుకల్లో భాగంగా రంగులను పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తె లుపుకున్నారు. చిన్న, పెద్దతేడా లేకుండా ఆనందోత్సాహాల మధ్య రంగుల కేరింతలతో ఆ ప్రాంతం హోలీ శోభను సంత రించుకుంది.ఈ కార్యక్రమంలో ధర్మవీర్ యోగా శిక్షకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన రజిని, హేమలత, చిత్ర, పూర్ణిమ, లత, యోగ సాధకులు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, సంపత్, సతీష్, కొమురయ్య తదితరు లు పాల్గొన్నారు.



కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను తక్షణమే ప్రారంభించాలి

- హైదరాబాద్‌లో రైల్వే అభివృద్ధిపై ఎంపీ రఘునందన్‌రావు కీలక భేటీ

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, మార్చి 3: హైదరాబాద్‌లోని రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి, పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు.తెల్లాపూర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఆర్.యు.బి (RUB) పనుల పురోగతిని సమీక్షించిన ఎంపీ,ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అం దించాలంటే మల్టి మోడల్ ట్రాన్స్పోర్ట్ సిస్టమ్ (MMTS) సేవలను విస్తరించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.తెల్లాపూర్ నుంచి ఈదుల్ నాగులపల్లి వరకు, అలాగే తెల్లాపూర్ నుంచి ఇక్రిసాట్ వరకు ఎంఎంటిఎస్ విస్తరణ చేపట్టాలని, రైళ్ల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈదుల్ నాగులపల్లి ప్రాంతంలో రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేయాలని కోరుతూ, దీని ద్వారా భవిష్యత్తులో రైల్వే రవాణా మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహ దపడుతుందని తెలిపారు.తెల్లాపూర్ ఎంజిఐ ప్రాంతంలో ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మిం చేందుకు త్వరితగతిన డీపీఆర్ సిద్ధం చేయాలని కోరారు. ఇక మెదక్ అసెంబ్లీ పరిధిలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ వద్ద అజంతా ఎక్స్‌ప్రెస్ మరియు రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట జిల్లాలో చిన్నకోడూరు రైల్వే స్టేషన్ పనులను త్వరగా ప్రారంభించాలని, అలాగే పూర్తయిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను తక్షణమే ప్రారంభించాలని ఎంపీ కోరారు.



తిరుమల మేఘాటౌన్‌షిప్‌లో

ఘనంగా హోలీ

ప్రతిపక్షం, షాద్‌నగర్, మార్చి 3: షాద్ నగర్ తిరుమల మేఘా టౌన్ షిప్‌లో హోలీ సంబరాలు ఘనంగా, హుషారుగా జరిగాయి. మహిళలు, యువతీ యువకులు, కాలనీ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని హోలీ ఆనందంలో మునిగి తేలారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ, శుభాకాం క్షలు తెలియజేస్తూ పండుగను ఉత్సాహంగా జరుపు కున్నారు. డీజే పాటలతో యువత సందడి చేయగా, మహిళలు సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు ని ర్వహించారు. రంగుల మధ్య నవ్వులు,హర్షధ్వానాలతో తిరుమల మేఘా టౌన్ షిప్ ఒక రంగుల హరివిల్లులా మారింది. ఈ వేడుకలు కాలనీ వాసుల ఐక్యతను బలప రిచాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.



రంగుల హరివిల్లు ... ఇంటింటా హోలీ సందడి

- కనకమామిడి గ్రామంలో అంబరాన్నంటిన హోలీ పండుగ
- ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి
- సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి

ప్రతిపక్షం,మొయినాబాద్, మార్చి 3: హోలీ సంబురాలు అంబరాన్నింటి తాకాయి. మంగళవారం ఉదయం నుంచి మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో యువతి, యువకులు రంగుల్లో మునిగి తేలారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ.. కనకమామిడి గ్రామంలో హోలీ సంబరాలు అంబరాన్నం టాయి. సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సా హాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాల ని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గణేష్ రెడ్డి, మధు రెడ్డి, వార్డు సభ్యులు నాగమల్లారెడ్డి, ఆలూరి శ్రీనివాస్, రామ్ రెడ్డి, పెద్దోగోళ్ళ హన్మంత్, చకాలి ప్రవీణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.




రెడ్డిపల్లిలో హోలీ సంబరాలు

ప్రతిపక్షం,మొయినాబాద్, మార్చి 3: రెడ్డిపల్లి గ్రామంలో హోలీ పండుగను సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాణిక్యం ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాణిక్యం మాట్లాడుతూ... హోలీ పండుగ ఐక్యత, స్నేహభావానికి ప్రతీక అని అన్నారు. గ్రామ ప్రజలు అందరూ కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొ న్నారు. యువత రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు.మహిళలు సాంప్రదాయ వంటకాలు తయారు చేసి పరస్పరం పంచుకున్నారు.ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగల అరెస్టు

- 1.20 క్వింటాళ్ళ కాపర్ కాయిల్స్ రూ.2 లక్షల 75 వేల నగదు, రెండు టూ వీలర్ లు స్వాధీనం
- ఏడుగురి అరెస్టు పరారీలో ముగ్గురు



ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, మార్చి 3 : జిల్లాలో గత మూడు నెలల నుండి నవీపేట్, నందిపేట్, బోధన్ రూరల్ ఎడపల్లి మండల శివారులలో, నిర్మల్ జిల్లాకు సంబంధిం చిన బాసర, ముధోల్, తానురు, బైంసా కుంటాల నర్సా పూర్‌జి సంబంధించిన మండలాలకు శివారులలో ట్రా న్స్ఫార్మర్ కు సంబంధించిన రాగి తీగల చోరీలకు పాల్పడిన ముఠాను పట్టుకుని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వీటికి సంబంధించి వివరాలను వెల్లడించారు. గత కొంతకాలంగా నిజామాబాద్, నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాలలో ట్రాన్స్ఫారం చోరీలు జరుగుతుండడం వల్ల విద్యుత్ శాఖ అధికారులు ఫిర్యాదు ఇవ్వగా కేసులు నమో దయ్యాయి. దీనిపై నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమీ షనర్ అఫ్ పోలీస్ ప్రకాష్ యాదవ్ అధ్వర్యంలో బృందాలు ఏర్పడి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిజామాబాద్ ఆటోనగర్ కు చెందిన అఫ్జల్ ఖాన్, నిర్మల్ జిల్లా బైంసా కు చెందిన అర్బాజ్ ఖాన్ @ షేక్ అల్బాజ్, రెంజల్ కు చెందిన సిద్దిక్ ఖాన్, భైంసాకు చెందిన మహ్మద్ అఫ్సర్ లు గతంలో ఆవుల, బైక్ దొంగతనాలు, ఆటో దొంగతనం కేసులలో అరెస్టు అయి జైలుకు వెళ్లారు. రెంజల్ కు చెందిన అన్సార్@ హుస్సేన్ ఖాన్ , సాగర్ హిల్స్ కు చెందిన షేక్ తాహెర్ లు 2024లో దాదాపు 25 ట్రాన్స్ఫార్మర్ దొంగతనం కేసులలో బోధన్ టౌన్ నుండి అరెస్టయి జైలుకు వెళ్లారు. వీళ్లంతా జైల్లో కలుసుకొని ఒక ముటా గా ఏర్పడి ఇప్పటినుండి గోదావరి నది పరివాహక ప్రాంతాలు అయినా నిజామాబాద్, నిర్మల్ జిల్లాలోని పలు మండలాల లో ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకు న్నారు. దీంట్లో భాగంగా మొదట వీళ్లు నందిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గ్లామర్ బైక్ దొంగతనం చేశారు. వీళ్లు పగ టిపూట బైక్ పై పాత ట్రాన్స్ఫార్మర్లను(రాగి తీగలు ఉన్నటు వంటి ట్రాన్స్ఫార్మర్స్) గుర్తించడానికి రెక్కీ చేసుకొని రాత్రి అఫ్జల్ ఖాన్ కు సంబంధించిన ఆటోలో అందరూ కలిసి వచ్చి ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించిన కాపర్ కాయిల్స్ ను దొంగతనం చేసేవారు. ఈ విధంగా మొత్తం 34 కేసులకు సంబంధించి దాదాపు 8 నుండి 10 క్వింటాల్స్ రాగి తీగలను దొంగలించారు. దొంగతనం చేసిన కాపర్ కాయిల్స్ సొత్తును నిజామాబాద్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఒక చిన్న రూము కిరాయి తీసుకొని అక్కడ దా చిపెట్టి వాటిని సంచులలో నింపుకొని వారికి అనుకూలం ఉన్న సమయంలో బైంసాకు చెందిన చోరీచేసిన కాపర్ కాయిల్స్ కొనుగోలు బైంసాకు చెందిన మహబూబ్ ఖాన్ కు కిలోకి రూ. 800ల చొప్పున అమ్మేవారు. అలాగే మిగతా కొన్ని ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించిన కాపర్ కాయలను ని జామాబాద్ కు చెందిన బాలాజీ, రహన్ రాజా, నాందేడ్ కు చెందిన ఆరిఫ్లకు విక్రయించేవారు. ఇవన్నీ అమ్మగా వచ్చిన డబ్బులను జల్సాలకు ఇతర ఖర్చులకు ఉపయోగించుకు న్నారు. పోలీసులు చాకచక్యంతో తమకున్న ఆధారాలు సమాచారము సాంకేతిక పరిజ్ఞానంతో ఈ గ్యాంగ్ ను పట్టుకుని రెండు జిల్లాలకు సంబంధించిన దాదాపు 34 కేసులను చేధించి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం లో హాజరుపరచగా రిమాండ్‌కు పంపించారు.





ఇస్నాపూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌పై అనర్హత వేటు

- 8వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి అభ్యర్థిత్వం రద్దు
- కాంగ్రెస్ విప్ ధిక్కరణ ఫిర్యాదు పై అనర్హత వేటు వేసిన అధికారులు

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 3 : సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు సంచలనంగా మారాయి. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు అధీకృత ఎన్నికల అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున చైర్మన్ అభ్యర్థిగా నీలం కవిత, వైస్ చైర్మన్ అభ్యర్థిగా అల్లంగారి లక్ష్మీ బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అధీకృత విప్ గా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురా లు నిర్మలా జగ్గారెడ్డి, ఆయా అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఎన్నికల సమయంలో 8వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్య ర్థికి అనుకూలంగా ఓటు వేశారు. అలాగే, వైస్ చైర్మన్ ఎన్ని కలో పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా స్వయంగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగ ణించిన విప్ అధీకృత ప్రతినిధి నిర్మలా జగ్గారెడ్డి ఈ నెల 18వ తేదీన లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, పట్లోళ్ల మాధవి విప్‌ను ధిక్కరించినట్లు ఎన్నికల అధికారి శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అధికారి పట్లోళ్ల మాధవికి షోకాజ్ నోటీసు జారీ చేసి, ఆమె సమాధానం స్వీకరించిన అనంతరం అందుబాటులో ఉన్న ఆధారాల ను పరిశీలించారు. అనంతరం మార్చి 2న పట్లోళ్ల మాధవి సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వి షయాన్ని జిల్లా ఎన్నికల అధికారి సంగారెడ్డి కలెక్టర్ కు, అలాగే రాష్ట్ర ఎన్నికల అధికారికి తగు సమాచార నిమిత్తం తెలియజేశారు. సోమవారం రోజున ఇస్నాపూర్ మున్సిపా లిటీ తొలి సమావేశం నిర్వహించిన మరుసటి రోజే వైస్ చైర్ పర్సన్ పైన అనర్హత వేటు పడడంతో ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ విప్ దికరించడంతో వైస్ చైర్ పర్సన్ అన ర్హత వేటుపడడంతో కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ఏంటనేది వేచి చూడాలి.



మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 3: ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక గా నిలుస్తాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పటాన్చెరు నియోజక వర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.



హోలీ వేడుకల్లో ఎమ్మెల్సీ దంపతులు

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 3 : సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి స్వగృహం లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ దంపతులు, కాలనీవాసులు చిన్నారులు, ము న్సిపాలిటీ కార్మికులతో కలిసి హోలీ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. చిన్నారులు రంగులను చల్లు కుంటూ హోలీ వేడుకలను హోరెత్తించారు. వారి ఇంటికి వెళ్లి చిన్నారులు రంగులు పోస్తూ హోలీ వేడుకను అంగరంగ వైభవంగా జరుపుకొని ఆనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు పై సాధించిన విజయంకు ప్రతీక గా చిన్న, పెద్ద అని తేడా లేకుండా హోలీ వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. ఈ రంగుల పండుగ హోలీ అందరికి సరికొత్త ఆనందాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. రంగులు చల్లుకునేట ప్పుడు ఇతరులకు ఇబ్బందిగా మారకుండా చూసుకోవ లన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పండుగను హుందాగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్డీసీ కొరియర్‌పై చర్యలు తీసుకోవాలి

- పార్శిల్ మిస్సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, మార్చి 3 : తాము పంపిన పార్శిళ్లను తారుమారు చేసిన ఎఫ్డీసీ కొరియర్ సర్వీస్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు మంగళవారం రెండో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగరంలోని ఆర్ ఆర్‌చౌరస్తా లో బాధితులు ధర్నా చేసి స్థానిక రెండో టౌన్ లో వినతి ఇచ్చారు. డెల్ షోరూమ్ యజమాని, బాధితుడు కెతావత్ వెంకట రాములు మాట్లాడుతూ తాను గతనెల ఫిబ్రవరి 12న ఖలీల్‌వాడి లోని ఎఫ్డీసీ కొరియర్ ద్వారా హైదరాబాద్ కు నాలుగు ట్యాబ్‌లు ప్యాకింగ్ చేసి పంపి నట్లు తెలిపారు. కాగా అట్టి పార్శిల్ చేరాల్సి ఇప్పటి వరకు చేయలేదన్నారు. వెళ్లలేదన్నారు. దీనిపై స్థానిక ఎఫ్డీసీ కొరియర్ లో సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని వాపోయారు. తాను పంపిన పార్శిల్ పై విచారి స్తే సదరు కొరియర్ సిబ్బంది తన పార్శిల్‌ను మిస్‌ప్లేస్ చే సినట్లు తెలిసిందన్నారు. ఈ విషయమై హైదరాబాద్ లోని సదరు కొరియర్ బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదిస్తే మాకు సంబంధం లేదన్నట్లు సమాధానం ఇచ్చారని తెలిపారు. ఈ విషయమై తమకు న్యాయం చేయాలని రెండో టౌన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. అలాగే నిజామా బాద్ నగరంలో మరికొందరు తమ పార్శిల్లు సైతం మిస్ అయినట్లు తెలిపారు.



ఇరాన్‌పై జరుగుతున్న దాడుల వెనుక ఇజ్రాయెల్ జాతీయవాదం ప్లాన్ ఉంది. తమ దేశ సరిహద్దుల వరకు ఇజ్రాయెల్ ప్రాబల్యాన్ని విస్తరించాలని ఇదంతా చేస్తున్నారు. పాక్‌ను సామంత రాజ్యంగా మార్చే కుట్ర జరుగుతోంది. ఇందులో అఫ్గాన్, ఇండియాకు భాగముంది. తమ అణుశక్తిని ప్రపంచం గుర్తించింది. దేశాన్ని కాపాడేందుకు సైన్యం రెడీగా ఉంది.

- పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్

ప్రాంతీయం



చంద్రగ్రహణం నేపథ్యంలో వన దుర్గ మాత ఆలయం మూసివేత

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, మార్చి 3: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గాభవాని మాత ఆలయంను మంగళవారం ఉదయం తాత్కాలికంగా మూసివేశారు. చంద్రగ్రహణం సందర్భంగా గ్రహణానికి ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ నిర్వహించిన అనంతరం ఆలయాన్ని మూసివేసారు. బుధవారం వేకువ జామునే ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 8 గంటల నుంచి అమ్మవారి దర్శనం యధావిధిగా కొనసాగుతుందని ఆలయ అర్చకులు ఆలయ ఏవో వీరేశం పేర్కొన్నారు

అంతరాలను అధిగమించే ఆనందాల హోలీ

- అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం



ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, మార్చి 3: తెలంగాణ అస్తిత్వం, హోళి పండుగను పురస్కరించుకుని నేడు మంగళవారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేట లో "అంతరంగుల ఆనందాల హోళి" చిత్రాలను ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. అతను మాట్లాడుతూ "హోళీ హోళీలరంగా హోళీ చెమ్మకేళిల హోళి" "రింగు రింగు పిల్లా రూపులదండా, దండగాదురా దామం "మొగ్గా" గోగులుపుచే గోగులు గాచే ఓలచ్చగుమ్మడి గోగిపువ్వుతెచ్చి రంగుచేసిపూస్తా ఓలచ్చగుమ్మడి" జనపదాలు చిన్నప్పుడు సంతోషాన్ని సంస్కృతి పునరుత్తేజం కల్గించేవి. తెలంగాణ పండుగలకు సీఎం పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్నారు. హోలీ జనచైతన్యాన్ని ఆట పాటలద్వారా సంస్కృతిని జాగృత పరుస్తాయని సహజీవనాన్ని పెంపొందించి శోభాయమానంగా తీర్చిదిద్దుతాయన్నారు. అంతరాలను అధిగమించే అంతరంగుల భాహ్యపండుగ రంగుల హోళి, సహజీవన సౌందర్యానికి ప్రతీక అని, ప్రేమానురాగాలు సమత మమత ఆప్యాయతలు పెంపొందించి సుఖసంతోషాలతో ప్రపంచం ఎదుర్కొంటున్న దుర్మార్గ చర్యలను ఎండగడుతూ ఐక్యతను చాటుతాయని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాంక్షిస్తూ అందరికి హోలీ కలర్ఫుల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాటల బతుకమ్మ బోనాలు కోలాటం, అసైదూల ఆత్మీయతలే తెలంగాణ శ్రమజీవన పండుగలు. ప్రభుత్వం ఆరోగ్య దృష్ట్యా గుంపులు గుంపులుగా కెమికల్ రంగులు వాడకుండ వాడవాడలా, ప్రకృతి రంగులతో ప్రతి ఒక్కరు ఇంట్లో హోళి అనందాలను పంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.



ఎంఎంటీఎస్ సేవలను విస్తరించాలి

- సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసిన మెదక్ ఎం పి రఘునందన్ రావు

ప్రతిపక్షం, దుబ్బాక, మార్చి 3: ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడేలా ఎంఎంటీఎస్ సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కోరారు. మంగళవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ని మర్యాదపూర్వకంగా కలిసి మెదక్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ముఖ్యంగా తెల్లాపూర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఆర్.యు.బి పనుల పురోగతిపై జనరల్ మేనేజర్ తో చర్చించారు. అలాగే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా ఎంఎంటిఎస్ సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ వినతిపత్రం కూడా సమర్పించినట్టు ఎం పి మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. తెల్లాపూర్ నుండి ఈదుల్ నాగులపల్లి వరకు , తెల్లాపూర్ నుండి ఇక్రిసాట్ వరకు ఎంఎంటిఎస్ విస్తరణ చేయాలని, అలాగే ట్రైన్ల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఈదుల నాగులపల్లి ప్రాంతంలో రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేయాల్సిందిగా కూడా జీఎం ని కోరారు. ఈ టెర్మినల్ ఏర్పాటు ద్వారా భవిష్యత్తులో రైల్వే రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే తెల్లాపూర్ ఎంఐజి ప్రాంతం మధ్యలో ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించే విధంగా ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని వీలైనంత తొందరగా డీపీఆర్ తయారు చేయాలని కోరినట్టు ఎం పి తెలిపారు. అలాగే మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ వద్ద అజంతా ఎక్స్‌ప్రెస్ , రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట జిల్లా లో చిన్నకోదూరు లో ఇటీవల మంజూరు చేసిన రైల్వే స్టేషన్ పనులు తొందరగా ప్రారంభించాలని , అలాగే అన్ని పూర్తి అయినా కొమురవెల్లి రైల్వే స్టేషన్ ని తొందరగా ప్రారంభించాలని కోరినట్టు ఎంపీ తెలిపారు.



మంత్రి పొంగులేటిని కలిసిన కలెక్టర్

ప్రతిపక్షం ప్రతినిధి, హనుమకొండ, మార్చి 3: ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసి జిల్లాలో ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.

వన్యప్రాణుల సంరక్షణకు అడవులే ఆధారం

- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మహమ్మద్ జలీల్

ప్రతిపక్షం, మెదక్ టౌన్, మార్చి 3: పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, వన్యప్రాణులకు సురక్షితమైన ఆవాసాన్ని కల్పించడానికి చెట్లు నాటడం ఒక్కటే మార్గమని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మహమ్మద్ జలీల్ పేర్కొన్నారు.మంగళవారం వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి గ్రామ పంచాయతీలో అటవీ శాఖ, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మానస రాములు,ఉప సర్పంచ్ మహేష్, ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ శ్రీహరి, బీట్ ఆఫీసర్లు శోభారాణి, గబ్బర్ సింగ్, ధనలక్ష్మి,వార్డు సభ్యులు రూప విజయ్, నర్సింలు, మహేష్, సోనీ ప్రియా, సావిత్రి, నర్సింలు, మధు గౌడ్, సత్తెమ్మ, పోచ గౌడ్, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్



ప్రతిపక్షం, గజ్వేల్, మార్చి 3: ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ గజ్వేల్ నందు అరుదైన గర్భాశయ ఫైబ్రైడ్ (లియోమయోమస్) శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.అన్నపూర్ణ తెలిపారు. 43 సంవత్సరముల హైదరాబాద్ కు చెందిన ఒక మహిళకు గర్భాశయం (గర్భసంచి) కందర గోడలలో పెరిగే కణిత (టి ఏ హెచ్) పెద్ద గర్భాశయ ఫైబ్రైడ్, పరిమాణంలో 13/11/10 సెంటీమీటర్లు కలిగిన ఒక పెద్ద ఫైబ్రైడ్ లేదా లియోమయోమాస్ అని పిలవబడే అరుదైన ఆపరేషన్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ గజ్వేల్ నందు విజయవంతంగా నిర్వహించడం జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డా. అన్నపూర్ణ మాట్లాడుతూ ఇది మహిళల గర్భాశయంలో కనిపించే అత్యంత అసాధారణమైన "కణతి" చాలామంది రోగులలో కనిపించవు అయినప్పటికీ 30 శాతం మంది అసాధారమైన గర్భాశయ రక్తస్రావము, కడుపులో నొప్పి, రక్తహీనతకు కారణం వంటి లక్షణాలు కనిపించవచ్చు, పొత్తికడుపు పూర్తిగా నిండడం వంటి భావన, అత్యవసర మూత్ర విసర్జన, నొప్పితో కూడిన అలసట, అంతర్గత రుతుస్రావము, దిగువ వెన్నునొప్పి, సంతానలేమి, బహుళ గర్భాస్రావాలు, గర్భదారణలో ఇబ్బందులు కలుగుతాయని ఆమె తెలిపారు. ఎవరైనా ఇటువంటి లక్షణాలు ఉంటే గజ్వేల్ హాస్పిటల్ ను సంప్రదించాల్సిందిగా సూచించారు. ఈ శస్త్ర చికిత్సలో డా. త్రివేణి, డా. ప్రవీణ్, డా. ప్రేమ్ కిషోర్, అనస్థీషియా డా. మైపాల్, డా. సతీష్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్స్ సునీత, సునీల్, థియేటర్ అసిస్టెంట్లు సిహెచ్, వెంకట్ రాజకుమార్, పి. రాజు. అస్ర, పేషంట్ కేర్, యాదమ్మలు పాల్గొన్నట్లు తెలిపారు.



పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, మార్చి 3: చిన్న కోడూరు మండలంలో పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) పంటకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో ఈసారి రైతులు సుమారు 2000 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటను సాగు చేసినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.ప్రస్తుతం పంట కోత దశకు చేరుకున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ. 7,721 ఉన్నప్పటికీ, మార్కెట్లో కేవలం రూ. 6,000 వరకు మాత్రమే ధర లభిస్తోందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు సంవత్సరాలుగా రైతులకు యూరియా సరఫరా, రైతు భరోసా నిధుల విడుదల, విత్తనాల పంపిణీ, 24 గంటల విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మద్దతు ధరకు పంట కొనుగోలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌తో పాటు సర్పంచులు సదానందం గౌడ్, ఇట్టబోయిన శ్రీనివాస్, రాజిరెడ్డి, ములకలకుంటయ్య, మధుసూదన్ రెడ్డి, యాదయ్య, సీనియర్ నాయకులు కీసర పాపయ్య, కొండం రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- జాగృతి నాయకులు శ్రీనివాస్

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, మార్చి 3: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా జాగృతి నాయకులు, మాజీ ఎంపీటీసీ సిద్ధర బోయిన శ్రీనివాస్, వరికోలు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం, అమ్మాయిలకు స్కూటీలు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు.నిరుద్యోగ యువకులు తమ సమస్యలను ప్రస్తావించేందుకు ప్రయత్నించగా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి గోడును పట్టించుకోకపోవడం తగదన్నారు.హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పలుమార్లు నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. తక్కువ జీతాలతో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, లేకపోతే తెలంగాణ గడ్డపై ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం సరికాదని, భవిష్యత్తులో రాజకీయ పార్టీలు అమలు కాని వాగ్దానాలు చేయకుండా కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, నాణ్యమైన ఉచిత వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు కూడా ఉచితాలపై ఆధారపడకుండా అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని జాగృతి నాయకులు విజ్ఞప్తి చేశారు.



స్వార్థ రాజకీయాలకు దళితులు బలి..!

- పార్టీ నేతలకు మద్దతుగా ఉండి జైలు పాలు
- దళిత యువకులు జైల్లో.. తీవ్ర ఇబ్బందుల్లో కుటుంబీకులు
- 20 రోజులుగా సంగారెడ్డి కంది జైల్లో శిక్ష అనుభవిస్తున్న దళిత యువకులు
- దళితుల కుటుంబాలను పరామర్శించని రాజకీయ పార్టీలు



ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, మార్చి 3: స్వార్థ రాజకీయాల్లో దళితులను తమ స్వప్రయోజనాల కోసం మున్సిపల్ ఎన్నికల్లో వాడుకొని జైలు పాలు చేసిన సంఘటన మెదక్ లో జరిగింది.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర దాడులు చేసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ 32 వార్డులు ఉండగా 15వ వార్డులో భారత రాష్ట్ర సమితి నుండి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లికార్జున్ గౌడ్ భార్య మాజీ కౌన్సిలర్ ఆరేళ్ల గాయత్రి పార్టీ తరఫున బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జర్నలిస్ట్ దొంతి నరేష్ గౌడ్ బరిలో నిలిచారు. రెండు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. ప్రధాన పార్టీల మధ్య జరిగిన ఘర్షణలు దళితులు బలైపోయారు. దళితవాడ పిట్లం బేస్ లో చెలరేగింది రెండు కుటుంబాలు ఒక పార్టీకి మద్దతుగా ఉండగా, మరికొన్ని కుటుంబాలు మరో పార్టీకి మద్దతుగా నిలిచారు. దళిత కుటుంబాలు రెండు వర్గాలుగా చీలిపోయి వారి మధ్య ఘర్షణ మొదలైంది. రెండు పార్టీల మధ్య జరిగిన ఘర్షణలు ఒకరి ఇండ్లపై ఒకరు దాడులు చేసుకునే వరకు వచ్చింది. ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు పిట్లం బేస్ లో అర్ధరాత్రి ఏమి జరుగుతుందని వెళ్ళగా అక్కడ ఓటర్లకు డబ్బులు, మద్యం పంచుతున్నారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో రాత్రి 12 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే వాహనంపై దాడులు చేసేందుకు ఒక వర్గం ప్రయత్నం చేసిందని, మరో వర్గం వారు దాడులు చేసుకునే పరిస్థితి వచ్చింది. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకోవడంతో కొందరు జైలు పాలు అయ్యారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో దాడులు చేసేందుకు ప్రయత్నం చేశారని పోలీసులు 13 మందిని సంగారెడ్డి జిల్లా కంది జైలు రిమాండ్ కు తరలించారు. జైలు పాలైన వారిలో తొమ్మిది మంది ఎస్సీ మాల సామాజిక వర్గానికి సంబంధించిన వారు ఉండడం గమనార్హం. భారత రాష్ట్ర సమితికి ముఖ్యమైన కార్యకర్తలుగా, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అనుచరులుగా ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పిట్లం బేస్ లో నివాసముండే రెండు కుటుంబాలు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలుకుతున్నారని వారిని కట్టడి చేయడానికి ఒక వర్గం ప్రయత్నం చేసింది. రెండు ప్రధాన పార్టీల మధ్య మొదలైన ఘర్షణలో మహిళ ఎమ్మెల్యే కు ఫోన్ ద్వార సమాచారం అందించారు. మహిళను పరామర్శించేందుకు రాత్రికి పిట్లం బేస్ కు ఎమ్మెల్యే రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి పైన దాడికి పాల్పడుతూ ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారినాయి. కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యన దళితులు జైలు పాలు కావడంతో పాటు ఆర్థికంగా నష్టపోయారు. 13 మంది లో తొమ్మిది మంది దళితులను గత 20 రోజులుగా జైల్లో ఉండడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు రోజు కూలి పని చేసుకుని జీవనం సాగిస్తారు. కుటుంబ యజమానులు జైలు పాలు కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జైల్లో ఉన్న తొమ్మిది మంది కుటుంబాలకు పక్కింటి వారు మాట్లాడని పరిస్థితి ఉంది. పోలీసులు ఎంత మంది మీద కేసు పెడతారో అని భయభ్రాంతులకు గురైతున్నారు. దళితవాడ ప్రజలు భయంతో జీవనం సాగిస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే జైలు పాలైన తొమ్మిది కుటుంబాలకు ఏ రాజకీయ నాయకుడు పరామర్శించిన దాఖలాలు లేవు. 20 రోజులుగా సంగారెడ్డి జిల్లాలోని కంది జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. పోలీసులు ఎస్సీ ఎస్టీలపై నే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు హత్యప్రయత్నం కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు జైలు పాలు కావడంతో భార్య పిల్లలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.



మెదక్ పోలీసుల హోలీ సంబరాలు

ప్రతిపక్షం, మెదక్ టౌన్, మార్చ్ 3: మెదక్ జిల్లా ఎస్పీ పోలీస్ క్యాంపు కార్యాలయం వద్ద హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ మహేందర్, పోలీసు సిబ్బందితో కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు సంతోషంగా హోలీ పండుగలు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో , సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, ఎసైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




నా కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు ఒక యాక్సిడెంట్ జీవితాన్ని తలకిందులు చేసింది. 2002లో వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పుడు యాక్సిడెంట్ జరిగింది. తీవ్ర గాయాలవడంతో 8 నెలలు మంచానికి పరిమితమయ్యా. నా కెరీర్ ముగిసిందనుకున్నా. కానీ డైరెక్టర్ కరు పళనియప్పన్ "పార్థిబన్ కనవు" మూవీలో అవకాశం ఇవ్వడంతో మళ్లీ కెమెరా ముందుకు రాగలిగా.

- నటి స్నేహ

విశ్వ వీక్షణం

పశ్చిమాసియా దేశాలతో మాట్లాడిన మోడీ



ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ,మార్చి 3: ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. గత 48 గంటల్లో ప్రధానమంత్రి 8 పశ్చిమాసియా దేశాల అధినేతలతో మాట్లాడారు. యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, జోర్డాన్, బహ్రెయిన్, ఒమన్, కువైట్, ఖతార్ నాయకులతో మాట్లాడారు. అటు కేంద్ర విదేశాంగ శాఖ కూడా ఆందోళ వ్యక్తం చేసింది. మరోవైపు పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఓ బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. మంగళవారం మధ్యాహ్నం ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఒమన్, కువైట్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతా అంశాలపై ప్రధాని మోదీ చర్చించారు. గత రెండు రోజుల్లో మొత్తం 8 దేశాధినేతలతో చర్చలు జరిపారు. ఆయా దేశాల సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను ఉల్లంఘిస్తూ జరిగిన దాడులను ఖండించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ వారి ప్రజలతో ఐక్యతగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

రంగులు మారిన లోకం.. నటనతో నిండిన బంధం!





డాక్టర్ సూర్యదేవర రామకృష్ణ
9490754169

ప్రపంచం ఒక పెద్ద రంగస్థలం. మనమందరం కేవలం నటులమే అన్నాడు ప్రసిద్ధ ఆంగ్ల కవి షేక్స్పియర్. ఆనాడు ఆయన ఈ మాటలను ఒక కావ్యాత్మక కోణంలో చెప్పి ఉండవచ్చు. కానీ, నేటి కాలంలో ఆ మాటలు అక్షర సత్యాలుగా, మన జీవితపు చేదు వాస్తవాలుగా మారిపోయాయి. ఒకప్పుడు సమాజం అంటే నిజాయితీకి, కల్మషం లేని సంబంధాలకు, ఆత్మీయ పలకరింపులకు నిలయంగా ఉండేది. కానీ నేడు? ఒక మనిషి మరొకరిని కలిసినప్పుడు, ఆ చిరునవ్వులో ఎంత నిజం ఉందో, ఆ పలకరింపులో ఎంత నటన ఉందో అర్థం చేసుకోవడం ఒక చిక్కుముడిలా మారింది. నేటి ఆధునిక మనిషి ఒకే శరీరంలో మూడు వేర్వేరు ముఖాలను మోస్తున్నాడు. ఇంట్లో ఒక ముఖం, బయట లోకానికి కనిపించే మరో ముఖం, ఇక సోషల్ మీడియా అనే రంగుల ప్రపంచంలో ప్రదర్శించే ఇంకొక ముఖం. ఈ మూడు ముఖాల మధ్య అసలైన మనిషి ఎక్కడో కనుమరుగైపోతున్నాడు. విద్యావంతులు, పామరులు, చిన్నలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఈ సామాజిక నటనలో భాగస్వాములు అయిపోతున్నారు. ఈ వ్యాసం మన చుట్టూ ఉన్న ఈ కృత్రిమత్వాన్ని, దాని వెనుక ఉన్న మానసిక సంఘర్షణలను లోతుగా విశ్లేషించే ప్రయత్నం చేస్తుంది. నటన అంటే కేవలం వెండితెరపై చేసేది మాత్రమే కాదు. మన దైనందిన జీవితంలో మనం ఎదుటివారికి ఎలా కనబడాలి అని ఆశిస్తామో, ఆ రూపంలో మన ప్రవర్తనను మలుచుకోవడమే అసలైన నటన. దీనినే మనస్తత్వవేత్తలు సామాజిక నటన (Social Performance) అని పిలుస్తారు. సమాజంలో గుర్తింపు పొందడానికి, ఇతరుల మెప్పు సంపాదించడానికి లేదా తిరస్కరణకు గురవుతామనే భయంతో మనం మన నిజమైన స్వయాన్ని లోపలే అణచివేస్తాం. ఉదాహరణకు, మనసులో కొండంత బాధ ఉన్నా పైకి మాత్రం నేను చాలా సంతోషంగా ఉన్నాను అని నవ్వడం, లోపల అసూయ ఉన్నా పైకి నీ శ్రేయస్సు కోసమే చెబుతున్నాను అని సలహాలు ఇవ్వడం నేడు సర్వసాధారణం అయిపోయింది. దీనిని నిపుణులు ఫేస్ మేనేజ్మెంట్ (Face Management) అని కూడా అంటారు. అయితే, ఈ ముసుగులు తాత్కాలికంగా ఉపశమనాన్ని ఇచ్చినా, దీర్ఘకాలంలో వ్యక్తిగత మానసిక ఆరోగ్యంపై, సామాజిక బాంధవ్యాల పటిష్టతపై తీవ్ర ప్రభావం చూపుతాయి.ఈ నటన మన సమాజంలో ప్రధానంగా మూడు రూపాల్లో కనిపిస్తుంది. ఒక ఉద్యోగి తన పైఅధికారి అన్యాయంగా ప్రవర్తించినా, కెరీర్ కోసం చిరునవ్వుతో అంగీకరించడం, ఒక కోడలు అత్తగారి వేధింపులను భరిస్తూ బయట మాత్రం మా అత్తగారు చాలా మంచివారు అని చెప్పడం, విడాకుల అంచున ఉన్న దంపతులు సోషల్ మీడియాలో హ్యాపీ కపుల్ ఫోటోలు పెట్టడం ఇవన్నీ ఈ కోవకే చెందుతాయి. తెలుగు సమాజంలో ఇది ఒక జబ్బులా మారుతోంది. తమ ఆర్థిక స్తోమతకు మించి అప్పులు చేసి మరీ ఆడంబరంగా పెళ్ళిళ్ళు చేయడం, విలాసవంతమైన వస్తువులను ప్రదర్శించడం ద్వారా మేము గొప్పవాళ్ళం అని నిరూపించుకోవాలనుకోవడం ఇందులో భాగం. ఈ నటన వల్ల సమాజంలో ఒక తప్పుడు ప్రమాణం ఏర్పడి, మధ్యతరగతి కుటుంబాలు మరింత కుంగిపోతున్నాయి. అవసరానికి మాత్రమే పలకరించే స్నేహితులు, స్వార్థం కోసం ప్రేమను నటించే వ్యక్తులు నేడు మన చుట్టూ కోకొల్లలు. నేను నీ శ్రేయోభిలాషిని అంటూనే వెన్నుపోటు పొడిచే సంస్కృతి పెరిగిపోతోంది. ఇక్కడ సంబంధాలు మనసుల మధ్య కాక, అవసరాల మధ్య కొనసాగుతున్నాయి. నటనకు నేడు అతిపెద్ద వేదిక సోషల్ మీడియా . ఒకప్పుడు మనిషి తన నటనను కొన్ని గంటలకే పరిమితం చేసేవాడు. కానీ ఇప్పుడు ఇరవై నాలుగు గంటలూ నటిస్తూనే ఉండాలి. ఇన్స్టాగ్రామ్ ఫిల్టర్ల వెనుక మన ముఖం మీది మొటిమలనే కాదు, మనసులోని వ్యధను కూడా దాచేస్తున్నాం. ఎక్కడో విదేశీ ప్రయాణాలు చేస్తున్నట్లు, ఖరీదైన హోటళ్లలో తింటున్నట్లు ఫోటోలు పెడితేనే మనకు విలువ ఉంటుందనే భ్రమలో బతుకుతున్నాం. పరిశోధనల ప్రకారం, సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపేవారు తీవ్రమైన ఆందోళన (Anxiety) మరియు నిరాశకు లోనవుతున్నారు. దీనికి కారణం పోలిక. ఇతరులు పోస్ట్ చేసే ఎడిట్ చేసిన అద్భుతమైన జీవితాన్ని చూసి, తమ సాధారణ జీవితం వ్యర్థమని భావించడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది. ఒకరి నటన మరొకరిలో అభద్రతా భావాన్ని పెంచుతోంది. మనుషులు ఎందుకు నటిస్తారు? దీని వెనుక బలమైన కారణాలు ఉన్నాయి: తిరస్కరణ భయం: నేను నిజంగా ఎలా ఉన్నానో అలా కనిపిస్తే, నన్ను ఈ సమాజం అంగీకరిస్తుందా? అన్న భయం మనిషిని ముసుగు వేసుకునేలా చేస్తుంది. మగాడు ఏడవకూడదు, ఆడది ఎదురు చెప్పకూడదు వంటి పాతకాలపు కట్టుబాట్లు మనుషులను వారి సహజ భావాలను వ్యక్తపరచకుండా అడ్డుకుంటున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వెనుకబడిపోతామనే భయం, కార్యాలయాల్లో మెప్పు కోసం చేసే ప్రయత్నాలు మనిషిని ఒక యంత్రంలా మార్చేస్తున్నాయి. చిన్నప్పుడు భావాలను పంచుకుంటే అది బలహీనత అని నేర్పిన ఇళ్లలో పెరిగిన పిల్లలు, పెద్దయ్యాక భావోద్వేగాలను దాచుకోవడంలో ఆరితేరిన నటులుగా మారుతున్నారు. నిరంతర నటన వల్ల సమాజానికి కలిగే నష్టం అపారం. మొదటిది, ఇది నమ్మకాన్ని తుడిచివేస్తుంది. ఒకరు సహాయం చేయడానికి ముందుకు వచ్చినా, దాని వెనుక ఏదో స్వార్థం ఉంటుందని అనుమానించే స్థితికి చేరుకున్నాం. రెండవది, ఇది మనసును అలసిపోయేలా చేస్తుంది. ఎప్పుడూ ఒక ముసుగును మోయడం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి, నిద్రలేమి, రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా, ఇది వాస్తవ సంబంధాలను నాశనం చేస్తుంది. ఇద్దరు వ్యక్తులు తమ నిజస్వరూపాలను దాచుకుని కలిసినప్పుడు, అక్కడ జరిగేది రెండు ముసుగుల కలయికే తప్ప, రెండు మనసుల సంభాషణ కాదు. ఇటువంటి బంధాల్లో ఓదార్పు ఉండదు, కేవలం ఔపచారికత మాత్రమే మిగులుతుంది. ఈ కృత్రిమ లోకం నుండి బయటపడాలంటే మనకు కావాల్సింది ప్రామాణికత' (Authenticity). మన ఆలోచనలు, మాటలు మరియు ప్రవర్తన ఒకేలా ఉండటమే ప్రామాణికత. దీనికోసం మొదట మనం మనల్ని మనం ప్రేమించుకోవడం నేర్చుకోవాలి. నేను ఇలాగే ఉన్నాను, ఇది నా బలం, ఇది నా బలహీనత అని నిజాయితీగా అంగీకరించే ధైర్యం కావాలి. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుండే భావాలను పంచుకోవడం నేర్పాలి. ఏడవడం బలహీనత కాదు, అది ఒక భావ వ్యక్తీకరణ అని వారికి చెప్పాలి. విజయాలనే కాదు, అపజయాలను కూడా హుందాగా స్వీకరించడం నేర్పాలి. సమాజంలో కూడా మార్పు రావాలి. ఎవరు ఎంత సంపాదించారు అనే దానికంటే, ఎవరు ఎంత నిజాయితీగా జీవిస్తున్నారు అన్నదే గొప్పతనానికి కొలమానం కావాలి. మన తెలుగు సంస్కృతి సత్యమేవ జయతే అన్న సూక్తిపై ఆధారపడి ఉంది. నన్నయ, తిక్కనల నుండి నేటి కవుల వరకు అందరూ సత్యాన్ని, మనసున్న మాటను కీర్తించినవారే. మనసున్న మాటే మాట. నోటున్న మాట నోట్లో మాట అన్న పెద్దల మాటను మనం మర్చిపోకూడదు. నేటి యువత ముందు ఒక ముఖ్యమైన ఎంపిక ఉంది. నటిస్తూ అందరి మెప్పు పొంది లోలోపల ఒంటరిగా కుమిలిపోవడమా? లేక నిజాయితీగా ఉంటూ, కొందరి విమర్శలు ఎదుర్కొన్నా మనశ్శాంతితో బతకడమా? నటన మీకు తక్షణ రక్షణ ఇవ్వవచ్చు, కానీ నిజాయితీ మాత్రమే మీకు శాశ్వతమైన ఆనందాన్ని, నిజమైన బంధాలను ఇస్తుంది. అద్దంలో ముఖాన్ని చూసుకోవడం సులభమే, కానీ ఆత్మను చూసుకోవడమే అసలైన విజయం. ఆ మార్పు మన నుండి, మన ఇంటి నుండి మొదలవ్వాలి. ముఖాలకు వేసుకున్న రంగులు కడిగేసి, మనసులతో మాట్లాడుకుందాం. అప్పుడే ఈ ప్రపంచం ఒక రంగస్థలం నుండి ఒక అందమైన నివాస స్థలంగా మారుతుంది.



నటిస్తూ అందరి మెప్పు పొంది లోలోపల ఒంటరిగా కుమిలిపోవడమా? లేక నిజాయితీగా ఉంటూ, కొందరి విమర్శలు ఎదుర్కొన్నా మనశ్శాంతితో బతకడమా? నటన మీకు తక్షణ రక్షణ ఇవ్వవచ్చు, కానీ నిజాయితీ మాత్రమే మీకు శాశ్వతమైన ఆనందాన్ని, నిజమైన బంధాలను ఇస్తుంది. అద్దంలో ముఖాన్ని చూసుకోవడం సులభమే, కానీ ఆత్మను చూసుకోవడమే అసలైన విజయం. ఆ మార్పు మన నుండి, మన ఇంటి నుండి మొదలవ్వాలి. ముఖాలకు వేసుకున్న రంగులు కడిగేసి, మనసులతో మాట్లాడుకుందాం. అప్పుడే ఈ ప్రపంచం ఒక రంగస్థలం నుండి ఒక అందమైన నివాస స్థలంగా మారుతుంది.



టెహ్రాన్ నుంచి భారతీయ విద్యార్థుల తరలింపు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, మార్చి 3: ఇరాన్అమెరికా యుద్ధంతో తీవ్ర భయాందోళనలు నెలకొన్న ఇరాన్ రాజధాని టెహ్రాన్ నుంచి చాలామంది భారత విద్యార్థులను ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు ఆ దేశంలోని మన దౌత్య కార్యాలయం మంగళవారం తెలిపింది. రవాణా, ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించినట్టు పేర్కొంది. అయితే కొద్దిమంది విద్యార్థులు వేరే ప్రాంతానికి రావడానికి అయిష్టత వ్యక్తం చేశారని, తాము టెహ్రాన్‌లోనే ఉంటామని చెప్పారని తెలిపింది. యుద్ధం కారణంగా ఏర్పడే ముప్పును తప్పించడానికే విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నట్టు పేర్కొంది.



భారత్‌లో కనువిందుగా 'బ్లడ్ మూన్'

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, మార్చి 3 : భారత్‌లో మంగళవారం అరుదైన ఖగోళ వింత ఆవిష్కృతమైంది. ఈ సంవత్సరం అత్యంత కీలక ఘటనగా భావిస్తున్న సంపూర్ణ చంద్రగ్రహణం దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్పష్టంగా కనిపించింది. న్యూఢిల్లీ, కోల్‌కతా, ప్రయాగ్‌రాజ్ , పూరీ, హైదరాబాద్ తదితర నగరాల్లో ప్రజలు ఈ ఖగోళ అద్భుతాన్ని ఆసక్తిగా వీక్షించారు. కొందరు డీఎస్ఎల్ఆర్ (డిజిటల్ సింగిల్ లెన్స్ రిఫ్లెక్స్) కెమెరాలతో ఈ దృశ్యాన్ని బంధించారు. భూమి నీడ చంద్రుడిని పూర్తిగా కమ్మేయడం వల్ల చంద్రుడు ఎరుపు లేదా రాగి వర్ణంలోకి మారడాన్నే శాస్త్రీయ పరిభాషలో 'బ్లడ్ మూన్' అని పిలుస్తారు. సూర్య కాంతి భూ వాతావరణం గుండా ప్రయాణించే క్రమంలో తక్కువ తరంగ దైర్ఘ్యం గల నీలి రంగు చెల్లాచెదురై, ఎక్కువ తరంగ దైర్ఘ్యం గల ఎరుపు రంగు మాత్రమే చంద్రుడి ఉపరితలాన్ని చేరుతుంది. ఫలితంగా చంద్రుడు ఎర్రగా కనిపిస్తాడు. ఇది కేవల దృశ్య మార్పు మాత్రమే.. దీంతో భూ వాతావరణానికి ఎలాంటి ప్రమాదం ఉండదని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.



పహల్గాం దాడి కేసులో వెలుగులోకి కీలక విషయాలు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, మార్చి 3: జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్‌లో గత ఏడాది జరిగిన ఉగ్రదాడికి సంబంధించి తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దాడి సమయంలో ఉగ్రవాదులు 'గో ప్రో హీరో 12 కెమెరాలను ఉపయోగించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) గుర్తించింది. చైనాకు చెందిన ఏఈ గ్రూప్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వద్ద ఈ 'గో ప్రో' కెమెరాలు ఉన్నట్లు తెలుసుకుంది. దాంతో ఉగ్రదాడికి వాడిన 'గో ప్రో' కెమెరాలు ఎక్కడి నుంచి వచ్చాయనే వివరాలను తెలుసుకునేందుకు చైనా సాయం కోరాలని ఎన్ఐఏ భావిస్తోంది. అందుకు జమ్ముకశ్మీర్‌లోని ప్రత్యేక న్యాయస్థానం నుంచి తాజాగా అనుమతులు లభించాయి. ఘటనా స్థలం నుంచి 'గో ప్రో హీరో 12 మోడల్ బ్లాక్ కెమెరాల' ను ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. ఈ కెమెరాల్లోని సమాచారం బయటికి తీయగలిగితే.. దాడికి ముందు ఉగ్రవాదుల కదలికలు, ప్రణాళికల గురించి తెలుసుకోవడంలో ఇవి కీలకంగా మారనున్నాయి. గత ఏడాది ఏప్రిల్ 18న పహల్గాం ఉగ్రదాడి జరిగింది. దానికి ఏడాది ముందు చైనాకు చెందిన ఏఈ గ్రూప్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వద్ద ఈ 'గో ప్రో కెమెరాలు' ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. 2024 జనవరి 30న చైనాలోని డోంగ్వాన్‌లో ఈ కెమెరాలు యాక్టివేట్ అయినట్లు ఎన్ఐఏ అధికారులు తెలుసుకున్నారు. ఆ తర్వాత కెమెరా తయారీదారు 'గో ప్రోబీవీ' కి నోటీసులు జారీచేశారు. అయితే వాటి లావాదేవీలకు సంబంధించి ఎలాంటి రికార్డులు లేవని తయారీదారులు పేర్కొన్నట్లు తెలిపారు.




వృత్తి పేరుతో పిలిస్తే అట్రాసిటీ చట్టం వర్తించదు

- అలహాబాద్ కోర్టు కీలక తీర్పు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, అలహాబాద్, మార్చి 3: ఒక వ్యక్తిని అతని వృత్తి పేరుతో పిలిచినంతమాత్రాన దానికి ఎస్సీ, ఎస్టీ వేధింపుల చట్టం వర్తించదని, ఒక వ్యక్తిని అవమానించేందుకు ఉద్దేశపూర్వకంగా అటువంటి పదాలను ఉపయోగించినట్లు రుజువైనపుడే ఆ చట్టాన్ని ప్రయోగించాలని పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పును వెలువరించింది. ఒక పని మనిషికి, ఆమె యజమానికి మధ్య జీతంపై ఏర్పడిన వివాదానికి సంబంధించిన కేసులో 2024లో గౌతమ్ బుద్ధ నగర్ జిల్లాలోని ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టు సమన్లు జారీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన క్రిమినల్ అప్పీలుపై జస్టిస్ అనిల్ కుమార్‌తోకూడిన సింగిల్ బెంచ్ ఇటీవల ఈ ఆదేశాలు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ చట్టంలోని వివిధ సెక్షన్లతోపాటు ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద పిటిషనర్‌కు ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. యజమాని ఇంట్లో దుస్తులు ఉతుకుతానని ఫిర్యాదుదారు వాదించింది.






ఇండియా చేరుకున్న పీవీ సింధు


- ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీకి దూరం

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఎట్టకేలకు స్వదేశానికి చేరింది. బ్రిటన్‌లో జరుగుతున్న ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ ఆడటం కోసం గతవారం భారత్ నుంచి బయల్దేరిన సింధు.. ఇరాన్ దాడులతో దుబాయ్‌లోనే నిలిచి పోయింది. అయితే మూడు రోజుల తర్వాత మంగళవారం బెంగళూరుకు చేరుకున్నట్టు ఆమె ఎక్స్ పోస్ట్‌లో తెలిపింది. 'సురక్షితంగా బెంగళూరుకు చేరుకున్నా. గడిచిన కొన్ని రోజులు అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొన్నా. తిరిగి ఇంటికొచ్చినందుకు సంతోషంగా ఉంది. ఈ కఠిన పరిస్థితుల్లో మమ్మల్ని ఇక్కడికి చేరుకునేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజతలు' అని పేర్కొంది. లండన్‌లో ఇప్పటికే మొదలైన ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీకి దూరమైనట్టు సింధు చెప్పకనే చెప్పింది. ప్రస్తుతానికి తాను విరామం తీసుకుంటానని ఆ తర్వాతే భవిష్యత్ టోర్నీలపై దృష్టి సారిస్తానని పోస్ట్‌లో తెలిపింది.




వార్ ఎఫెక్ట్.. భారత్ లోనే వెస్టిండీస్ జట్టు

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా మూడు రోజుల క్రితం కోల్‌కతా వేదికగా తమ ఆఖరి సూపర్ 8 మ్యాచ్‌లో టీమ్ఇండియా చేతిలో ఓడిన వెస్టిండీస్ జట్టు.. టోర్నీ నుంచి నిష్క్రమించినా ఇంకా భారత్‌లోనే ఉంది. గల్ఫ్‌లో ఇరాన్ దాడుల నేపథ్యంలో పలు దేశాల్లో గగన తలాలు మూసివేయడంతో ప్రయాణ ఆంక్షలు అమల్లో ఉన్న విషయం తెలిసిందే. భద్రతా కారణాలతో విమాన సంస్థలు తమ సేవలను తాత్కాలికంగా నిలిపేశాయి. వెస్టిండీస్ చేరుకునేందుకు గాను ఆ జట్టు దుబాయ్ మీదుగా వెళ్లాల్సి ఉండగా ప్రస్తుతానికి అందుకు అనువైన పరిస్థితులు లేకపోవడంతో విండీస్ జట్టు భారత్‌లోనే ఆగాల్సి వచ్చిందని క్రికెట్ వెస్టిండీస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు తాము ఐసీసీ, సంబంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని, తమ జట్టు భారత్‌లోనే సురక్షితంగా ఉందని వెల్లడించింది.



ప్రీక్వార్టర్స్‌కు దూసుకెళ్లిన లక్ష్యసేన్

భారత యువ షట్లర్ లక్ష్యసేన్ ఆల్ఇంగ్లండ్ ఓపెన్ సూపర్ 1000 టోర్నీ తొలిరౌండ్‌లోనే అదరగొట్టాడు. మంగళవారం మొదలైన ఈ టోర్నీలో అతడు.. ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకర్, డిఫెండింగ్ చాంపియన్ షి యు కి (చైనా)కు షాకిచ్చి ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్.. 2319, 1921, 2117తో చైనా షట్లర్‌కు షాకిచ్చాడు. 78 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన ఉత్కంఠ పోరులో ఇద్దరూ తలో గేమ్ నెగ్గారు. దీంతో రసవత్తరంగా సాగిన నిర్ణయాత్మక మూడో గేమ్‌లోనూ 66తో ఉన్న సేన్.. ఆఖరి విరామానికి ముందు 119తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అక్కడ్నుంచి ఆధిక్యాన్ని కొనసాగించుకుంటూ మ్యాచ్‌నూ సొంతం చేసుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ ఓటమి పాలవ్వగా మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ కపిలతనీషా క్రాస్టో 2117, 2119తో హో పాంగ్ రాన్‌చెంగ్ సు యిన్ (మలేషియా)ను చిత్తుచేసింది.




చిన్నస్వామి స్టేడియంలోనే ఐపీఎల్

త్వరలో మొదలుకాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 ఎడిషన్‌కు ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అభిమానులకు ఆ యాజమాన్యం శుభవార్త చెప్పింది. తమ సొంత మైదానమైన చిన్నస్వామిలో ఆర్‌సీబీ మ్యాచ్‌లు ఆడుతుందా? లేదా? అన్న ఉత్కంఠకు తెరదించుతూ.. రాబోయే సీజన్‌లో భాగంగా లీగ్ దశలో ఇక్కడ ఐదు మ్యాచ్‌లు ఆడేందుకు తమకు అనుమతి లభించినట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఐపీఎల్‌లో 14 మ్యాచ్‌లు ఆడే జట్లు.. తమ సొంత మైదానంలో 7, ప్రత్యర్థుల వేదికల్లో 7 మ్యాచ్‌లు ఆడతాయి. అయితే లీగ్ దశలో ఐదు మ్యాచ్‌లను చిన్నస్వామిలో ఆడే ఆర్‌సీబీ.. రెండు మ్యాచ్‌లను మాత్రం రాయ్‌పూర్ (ఛత్తీస్‌గఢ్)లో ఆడనుంది. దీని ప్రకారం ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ కూడా చిన్నస్వామిలోనే (సంప్రదాయం ప్రకారం డిఫెండింగ్ చాంపియన్ తమ హోంగ్రౌండ్‌లో తొలి మ్యాచ్ ఆడుతుంది) జరగనుంది. లీగ్ దశ ముగిశాక ప్లేఆఫ్స్‌లో ఒకటి, ఫైనల్ కూడా చిన్నస్వామిలోనే జరుగుతుందా? లేదా? అన్నదానిపై పూర్తి షెడ్యూల్ వెలువడితే గానీ స్పష్టత రాదు. టీ20 ప్రపంచకప్ సెమీస్ మ్యాచ్‌ల (ఈనెల 5) తర్వాత ఐపీఎల్ షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నట్టు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.



సోషల్ మీడియాకి దూరం..

పైకి మాత్రమే పట్టించుకోనట్టు నిర్లక్ష్యంగా కనిపిస్తారు కానీ.. నిరంతర విమర్శలు ఎంతటి వారినైనా మానసికంగా కృంగదీస్తాయి. వారిలో సినిమావాళ్లేం మినహాయింపు కాదు. పాపం.. ఈ విమర్శల కారణంగానే విసిగిపోయింది బాలీవుడ్ భామ అలియాభట్. దాంతో సోషల్ మీడియాకు కొన్నాళ్లు దూరంగా ఉండాలని నిర్ణయాన్ని తీసుకున్నారామె. ఈ మధ్యకాలంలో అంతర్జాతీయ వేదికలపై అలియా ఫ్యాషన్ షోలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు దారితీశాయి. అలియా ధరించిన వస్త్రాలపై, ప్రదర్శించిన తీరుతెన్నులపై కొందరు విమర్శలు గుప్పిస్తే.. మరికొందరు వ్యక్తిగతంగా కూడా వ్యాఖ్యలు చేశారు. ఈ ట్రోల్స్ ఆమెను మానసికంగా కలవరానికి గురిచేశాయి. ఈ నేపథ్యంలో కొన్నాళ్లపాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అలియా నిశ్చయించుకున్నారట. 'ఇకపై నా దృష్టి అంతా కెరీర్ పైనే. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ అండ్ వార్' నా కెరీర్‌లోనే అద్భుతమైన సినిమాగా నిలువనున్నది. ఇందులో నా భర్త రణబీర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఇంకా ఆనందాన్నిస్తుంది. ఇకనుంచి ప్రైవేట్ ఈవెంట్‌లకు కూడా దూరంగా ఉండాలనుకుంటున్నా. కేవలం నా సినిమాల ప్రమోషన్స్‌లో మాత్రమే పాల్గొంటా. మిగతా సమయమంతా ఇక కుటుంబానికే' అంటూ చెప్పుకొచ్చారు అలియాభట్.




స్పిరిట్.. నాన్ స్టాప్ షూటింగ్

పానిండియా సూపర్‌స్టార్ ప్రభాస్ 'స్పిరిట్' సినిమా షూటింగ్‌ను గత ఏడాది ద్వితీయార్థంలో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఓ షెడ్యూల్‌ని కూడా పూర్తి చేశారాయన. ప్రస్తుతమైతే షూటింగ్‌కి కాస్త విరామం ఇచ్చారు. ఈ గ్యాప్‌లో నటీనటుల ఎంపిక, నెక్స్ట్ షెడ్యూల్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో సందీప్‌రెడ్డి నిమగ్నమైనట్టు చిత్రబృందం చెబుతున్నది. మరోవైపు ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' షూట్‌లో బిజీగా ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం మళ్లీ 'స్పిరిట్' షూటింగ్ ఈ ఏడాది మే తొలివారంలో ప్రారంభం కానున్నది. ఇది భారీ షెడ్యూల్ అనీ, నిరవధికంగా జరిగే ఈ షెడ్యూల్‌తో షూటింగ్ మొత్తం పూర్తవుతుందని చిత్రయూనిట్ చెబుతున్నది. వచ్చే ఏడాది మార్చి 5న సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. 'స్పిరిట్'లో ప్రభాస్ పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ పాత్ర కోసం ఆయన మరింత ఫిట్‌గా మారారు. సందీప్‌రెడ్డి వంగా మార్క్ హీరోగా కొత్త ప్రభాస్‌ని ఇందులో చూస్తారని చిత్రబృందం చెబుతున్నది. త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో వివేక్ ఒబెరాయ్, ప్రకాష్‌రాజ్, సీనియర్ నటి కాంచన కీలక పాత్రలు పోషిస్తున్నారు. భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

'పెద్ది' పాటకు మెగాస్టార్ ప్రశంసలు

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' నుంచి విడుదలైన రెండో పాట 'రయ్ రయ్ రారా' మ్యూజిక్ లవర్స్‌ను ఊపేస్తోంది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ, అభిమానులను ఫుల్ ఎనర్జీ మోడ్‌లోకి తీసుకెళ్లింది. విడుదలైన క్షణం నుంచి యూట్యూబ్, రీల్స్ ప్లాట్ ఫారమ్‌లలో ఈ పాటకు విపరీతమైన స్పందన లభిస్తోంది. ఈ పాటపై తాజాగా మెగాస్టార్ చిరంజీవి స్పందించడం వైరల్‌గా మారింది. తన సోషల్ మీడియా ద్వారా 'రయ్ రయ్ రారా' పాటలో ఎనర్జీ, ఎమోషన్, సినిమాటిక్ బ్రిలియెన్స్ అద్భుతంగా కలిసిపోయాయని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా రామ్ చరణ్ డ్యాన్స్ గురించి ప్రస్తావిస్తూ, "సూపర్ స్పీడ్‌లోనూ అద్భుతమైన గ్రేస్‌తో స్టెప్పులు వేస్తూ కనిపించిన చరణ్‌ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది" అని తెలిపారు.



అందరికీ కనెక్ట్ అయ్యే గ్రిప్పింగ్ థ్రిల్లర్ 'సరస్వతి'

నిర్మాత పూజా శరత్ కుమార్

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత పూజా శరత్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచకున్నారు.

సరస్వతి ఎలా ఉండబోతుంది?
సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్న వన్ ప్యాకేజ్ పటాక. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దాం.

ప్రియమణి క్యారెక్టర్ గురించి?
ఆ క్యారెక్టర్ గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. వరలక్ష్మి మంచి విజన్ తో ఆ క్యారెక్టర్ ని డిజైన్ చేసింది. ఆ క్యారెక్టర్ కి ప్రియమణి గారు పర్ఫెక్ట్ యాప్ట్. చాలా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చారు.

మీ బ్యానర్ దోశ డైరీస్ గురించి ?
బ్యానర్ కి ఏదైనా మంచి పేరు పెట్టాలి అనుకున్నప్పుడు ఫుడ్ తో కనెక్షన్ నా పేరు అయితే అందరికీ కనెక్ట్ గా ఉంటుందని అనుకున్నాం. వరలక్ష్మికి దోశ చాలా



ఫేవరెట్. దోస డైరీస్ ఐడియా అందరికీ నచ్చింది.

మీకు ముందు నుంచి ప్రొడక్షన్ అంటే ఆసక్తి ఉందా?
నాకు ప్రొడక్షన్ పై ఆసక్తి ఉంది. చాలా మ్యూజిక్ షోలు చేశాను. అందులో రహమాన్ గారివి కూడా ఉన్నాయి. తర్వాత రడార్ లో కొన్నేళ్ళు పని పనిచేశాను. నాకు కెమెరా వెనక ఉండడమే ఇష్టం. అసలు యాక్టింగ్ రాదు.

సరస్వతి సినిమాకి ఇన్స్పిరేషన్ ఏంటి?
ఇదొక క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉం.ది ఈ ట్రైలర్ లో ప్రతి అమ్మాయి సరస్వతి లాగా ఉండదు సమయం వస్తే కాళీలా మారుతుంది అనే ఒక డైలాగ్ ఉంది. ఈ కథ వెనుక ఉన్న ఆలోచన అదే. ఒక స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ ఇందులో చూస్తారు. చాలా బలమైన కథ ఇది. వరలక్ష్మి చాలా పర్సనల్ గా కనెక్ట్ అయిన కథ.

ఈవిన్ గురించి?
ఈ కథ ఈటీవీ బాపినీడు గారి చెప్పాం, వారికి చాలా నచ్చింది. మేమే చేస్తామని చెప్పారు.

ఇందులో కోర్టు సీన్స్ ఎలా ఉంటాయి?
ఇందులో కోర్ట్ సీన్స్ చాలా ఇంపార్టెంట్. దాదాపు 7 నిమిషాల సింగిల్ షాట్ ఒకటి ఉంది. అది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ కథకి చాలా కనెక్ట్ అవుతారు. అందరు ఆడియన్స్ చూడదగ్గ సిని ఇది.

ఈ సినిమాని తెలుగులోనే తీయడానికి కారణం?
వరలక్ష్మి ఇప్పుడు హైదరాబాద్ అమ్మాయి అయిపోయింది. తన డైరెక్షన్ చేస్తున్న తొలి సినిమా తెలుగులోనే ఉండాలని తన బలంగా కోరుకుంది.

తమన్ గారి మ్యూజిక్ గురించి?
ఆయన మ్యూజిక్ విన్న తర్వాత మీరు చాలా సర్ప్రైజ్ అవుతారు. ఇందులో చాలా డిఫరెంట్ తమన్ గారిని వింటారు అది సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది. వరలక్ష్మి ఈ సినిమా విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. అద్భుతమైన ఆర్టిస్టులు ఇందులో ఉన్నారు. ప్రతి క్యారెక్టర్ కి కూడా చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రకాష్ రాజ్ గారితో పాటు అందులో ఉన్న ప్రతి క్యారెక్టర్ కథలో కీలకంగా ఉంటాయి.

శరత్ కుమార్ గారు సపోర్ట్ గురించి?
ఆయన ఈ సినిమా విషయంలో మాకు చాలా సపోర్ట్ చేశారు. సినిమా ఎలా జరుగుతుంది? అని కాల్ చేసి తెలుసుకునేవారు. అవుట్ పుట్ విషయంలో చాలా హ్యాపీగా ఉన్నారు. వరలక్ష్మికి ఇది చాలా ఎమోషనల్ అండ్ ప్రౌడ్ మూమెంట్. పరిశ్రమలో తన జర్నీ చాలా స్ఫూర్తిదాయకం.

ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నారా?
మార్చి 5న ఒక ప్రీమియర్ అనుకుంటున్నాం. సినిమాపై మాకు చాలా కాన్ఫిడెన్స్ ఉంది. జనవరి 6న ఈ సినిమా తెలుగులో రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత మిగతా భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం.

ఎలాంటి ప్రాజెక్ట్ చేయాలనుకుంటున్నారు?
దోశ డైరీస్ పై మంచి కథలన్నీ నిర్మించాలని ఆలోచన ఉంది. ఈ రోజుల్లో కథ అనేది రెలవెంట్ గా ఉండాలి. అలాంటి రిలెవెన్స్ ఉన్న కథలు కోసం చూస్తున్నాం. మా సంస్థ నుంచి ఎ జోనర్ సినిమా వచ్చినా అది బాగుండాలనేదే మా లక్ష్యం.

గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గురించి
బన్నీ వాసు గారికి కంటెంట్ చాలా నచ్చింది. రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చారు.
అలాగే బాలకృష్ణ గారికి ట్రైలర్ చాలా నచ్చింది. ఆయన విజివల్స్, డైలాగ్స్ చాలా ఎంజాయ్ చేశారు. దాదాపు గంటపాటు మాతో సమయాన్ని స్పెండ్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది.

కొత్త ప్రాజెక్ట్స్ గురించి?
కొన్ని స్క్రిప్ట్స్ మీద వర్క్ చేస్తున్నాము. ఫైనల్ అవ్వగానే పూర్తి వివరాలు తెలియజేస్తాం.

Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana- 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana- 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200